జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 | సంచిక 363 | హైదరాబాద్, అక్టోబరు 24 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00




# రాష్ట్రంలో జల కళ..

## ప్రాజెక్టులన్నీ ఫుల్ ట్యాంక్ లెవల్ యాసంగికి ఢోకా లేదు



హైదరాబాద్, : రాష్ట్రంలో జలదృశ్యం కన్నుల విందు చేస్తున్నాయి. బిర బిర కృష్ణ మ్మ, పరుగులు పెడుతుంటే గలగల గోదారి పరవళ్లతో రిజర్వాయర్లు పరవశించి పోతున్నాయి. అక్టోబర్ మాసం ముగింపు కు వస్తున్నప్పటికీ ఇంకా ప్రాజెక్టుల్లో ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోలు కొనసాగుతున్నాయి. గత కొద్ది సంవత్సరాల ముందుకు వెళ్లితే అక్టోబర్ మాసంలో ఇన్, ఔట్ ఫ్లోలు తగ్గిపోయాయి. ప్రాజెక్టుల గేట్లు మూతలు పడేవి. అయితే ప్రస్తుతం అందుకు భిన్నంగా జలదృశ్యం ఆవిష్కరిస్తోంది. ప్రాజెక్టుల్లో సంవృద్ధిగా నీరు చేరడంతో యాసంగి పంట విస్తీర్ణం పెరిగే అవకాశాలు అధికంగా ఉన్నాయి. యాసంగిలో 68.16లక్షల ఎకరాలకు సాగునీరు సంవృద్ధిగా అందించే అవకాశాలున్నాయని నీటిపారుదల శాఖ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో యాసంగికి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుంది.సుమారు 52.80 లక్షల ఎకరాల వరికి సునాయసంగా సాగునీరు అందించే అవకాశాలున్నా యని ఇరిగేషన్ శాఖ స్పష్టం చేసింది. అలాగే వరితో పాటుగా ఇతర పంటలకు కూడా సంవృద్ధిగా నీరు అందించేందుకు ఇరిగేషన్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టులో నీటి మట్టం గరిష్ట స్థాయిలో ఉండటంతో కేవలం ఒక కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందదించడంలో ఎలాంటి అంతరాయాలు లేవని అధికారులు చెప్పారు. ఒకవైపు నీటి పారుదల ప్రాజెక్టుల్లో నీటినిల్వలు సంవృద్ధిగా ఉండటం మరోవైపు రాష్ట్రంలోని 46వేల517 చెరువుల్లో నీరు పుష్కలంగా చేరడంతో పాటుగా వందలాధి చెరువుల నీరు మత్తడి దూకి పరవళ్లు తొక్కుతున్నాయి. మరోవైపు భూగర్భజలాలు పెరగడంతో బోర్ల పై ఆధార పడిన రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఇంకా సరిహద్దు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తుండటంతో ప్రాజెక్టుల్లోకి వరదనీరు చేరుతుంది. అలాగే రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలు ఈవరదనీటికి తోడవుతున్నాయి. ప్రాజెక్టుల్లోని గేట్ల నుంచి నీళ్లు పరవళ్లుతొక్కుతున్న దృశ్యాలు పర్యాటకులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి.

(మిగతా 2లో..)



## కేసీఆర్ దీపావళి శుభాకాంక్షలు

హైదరాబాద్, : దీపావళి పర్వదినం సందర్భంగా దేశ ప్రజలందరికీ సీఎం కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని దేశ ప్రజలంతా ఉత్సాహంగా జరుపుకొంటారని ఆయన అన్నారు. అజ్ఞానాంధకారాన్ని పారదోలి జ్ఞానపు కాంతులు ప్రసరింప జేయడమనే తత్వాన్ని దీపావళి మనకు నేర్పుతుందన్నారు. తెలంగాణ మాదిరిగానే దేశప్రజలందరి జీవితాల్లో ఆనందపు ప్రగతి కాంతులు వెల్లివిరియాలని, సుఖ శాంతులతో, సిరి సంపదలతో తులతూగాలనిదీపావళి సందర్భంగా సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు. బాణాసంచా వెలిగించే సందర్భంలో ప్రమాదాలకు గురికాకుండా, భక్తి శ్రద్ధలతో పర్యావరణ హితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని కోరారు.

## 18 లక్షల దీపాల వెలుగులో శ్రీరాముని నగరం



ఉత్తరప్రదేశ్, ప్రజాపాలన ప్రతినిధి:దీపావళిని పురస్కరించుకొని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అయోధ్యలో నిర్వహిస్తున్న దీపోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఇందులో పాల్గొనేందుకు యూపీకి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ తొలుత రామ జన్మభూమిలోని రాంలాలా విరాజ్ మాన్ స్వామిని దర్శించుకున్నారు. ఈసందర్భంగా మోడీకి రామజన్మభూమి ట్రస్టు సభ్యులు ఘన స్వాగతం పలికారు. స్వామి వారికి ప్రత్యేక హారతి ఇచ్చిన మోడీ.. రామ జన్మభూమి తీర్థ క్షేత్రాన్ని పరిశీలించారు. ఆ తర్వాత ప్రతిష్టాత్మకమైన భగవాన్ శ్రీరాముని రాజ్యాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.సాయంత్రం సరయూ నదీ తీరంలో నిర్వహించిన హారతి కార్యక్రమంలో మోడీ పాల్గొన్నారు. నదీ తీరంలో దాదాపు 18 లక్షల మట్టి ప్రమిదలను వాలంటీర్లు వెలిగించారు. బాణాసంచా, లేజర్ షో, త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ షో ఆకట్టుకున్నాయి. హారతి కార్యక్రమం తర్వాత రామ మందిర నిర్మాణ పనులను మోడీ పరిశీలించనున్నారు. దాదాపు 4వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి యోగి ప్రభుత్వం మెగా 'దీపోత్సవ్' వేడుకలను నిర్వహిస్తోంది. 2021లో దీపోత్సవ వేళ సరయూ నది ఒడ్డున 9 లక్షలకు పైగా మట్టి దీపాలు వెలిగించడంతో అయోధ్య ప్రపంచ రికార్డు సృష్టించింది.

**పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు..**

**దీపావళి శుభాకాంక్షలు**



**దీపావళి సందర్భంగా నేడు మా కార్యాలయం సెలవు కావున రేపు సంచిక వెలువడదు పున:దర్శనం బుధవారం**

**-ఎడిటర్**

## మర్రిగూడను అభివృద్ధి చేస్తాం.. బీజేపీని నమ్మి మోసపోవద్దు: మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్: బీజేపీ నేతల మాటలు నమ్మి ఓటర్లు మోసపోవద్దని మంత్రి హరీశ్‌రావు హెచ్చరించారు. మునుగోడు ఎన్నికల తేదీ దగ్గర పడగానే బండి సంజయ్, రఘునందన్, ఈటెల రాజేందర్ ఆరోగ్యం బాగోలేదంటున్నరని, ఇప్పుడు రాజగోపాల్ రెడ్డి కూడా అలాగే చేస్తడని మంత్రి తెలిపారు. బీజేపీ వాళ్ల రాజకీయం అలాగే ఉంటదని, చెయ్యి విరిగిందని ఒకరు, కాలు విరిగిందని ఒకరు సానుభూతి కోసం ప్రయత్నిస్తరని, అలాంటివి నమ్మి మోసపోవద్దని చెప్పారు.ఎల్బీనగర్ సాగర్ రింగ్ రోడ్డు సమీపంలోని ఫంక్షన్ హాల్లో మర్రిగూడ గ్రామ ప్రజలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి హరీశ్ రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మునుగోడు నుంచి వలస వచ్చిన వారు సొంత ఊర్లకు పోయే రోజులు చాలా దగ్గరలో ఉన్నాయని ఆయన చెప్పారు. (మిగతా 2లో..)

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి షోకాజ్ నోటీసులు




ALL INDIA CONGRESS COMMITTEE

TARIQ ANWAR
General Secretary

October 22, 2022

Dear Shri Reddy,

Shri B. ManickamTagore, MP, Incharge Telangana has brought to the notice of the Disciplinary Action Committee (DAC) that a voice recording is being heard you insisting on Shri Jabbar Bhai, a Congress leader to support the BJP candidate for the Munugode assembly by election on the 3rd November, 2022 who happens to be your sibling against the Congress candidate Smt. Palvai Sravanthi. It is alleged that this voice recording is viral on social media and prominent electronic and print media.

Prima facie, it is an act of breach of Party discipline. Therefore, this show cause notice is being issued seeking your reply within 10 days as to why disciplinary action not be taken against you as per the provisions of the Constitution of the Indian National Congress.

Yours sincerely,
(Tariq Anwar)
Member Secretary, DAC

Shri Komatireddy Venkat Reddy, MP

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ స్టార్ క్యాంపైనర్..ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి షాక్ ఇచ్చింది. ఇటీవల మునుగోడులో బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఓటు వేయాలని కోమటిరెడ్డి వెంకట్రెడ్డి ఫోన్ కాల్ చేసిన మాటలు రికార్డు అయిన విషయం తెలిసిందే. ఓ కాంగ్రెస్ లీడర్ తో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.అయితే కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్ గా ఉండి ఈ రకంగా ప్రవర్తించడంపై అధిష్టానం సీరియస్ అయింది. వెంకట్ రెడ్డికి కాంగ్రెస్ హై కమాండ్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వెంకట్ రెడ్డి పై పార్టీ క్రమశిక్షణ చర్యలకు సిద్ధమైంది. అయితే చర్యలు ఎందుకు తీసుకోకూడదో 10 రోజులలో సమాధానం చెప్పాలని నోటీసులో పేర్కొంది .మరి ఈ షోకాజ్ నోటీసులపై కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి.

## తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా?

### గట్టుప్పల్ రోడ్ షోలో మంత్రి కేటీఆర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: నేతన్నల సమస్యల గురించి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒక్కసారి కూడా అసెంబ్లీలో మాట్లాడలేదని టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని గట్టుప్పల్ లో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2018లో రాజగోపాల్ రెడ్డిని గెలిపిస్తే మునుగోడు ప్రజలను మోసం చేసిండు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నుంచి గెలిచి బీజేపీతో అంటకాగిండు. డబ్బులు పంచి ఉప ఎన్నికలో గెలవాలని రాజగోపాల్ రెడ్డి భావిస్తున్నడని మండిపడ్డారు. మునుగోడులో పంచేందుకు గుజరాత్ నుంచి డబ్బులు తెస్తున్నరన్నారు.మునుగోడు ఉప ఎన్నిక ఎందుకు వచ్చిందో ప్రజలు ఆలోచించాలి. గతంలో మునుగోడు ప్రాంతంలో పరిస్థితి ఎంట్ల ఉందో గుర్తు తెచ్చుకోండి. మునుగోడు ప్రాంతంలో ఫ్లోరోసిస్ పాపం గత పాలకులదే. ఉద్యమసమయంలోనే మునుగోడుకు వచ్చి ఫ్లోరోసిస్ బాధితుల బాధలు చూసిన. మునుగోడు నుంచి ఫ్లోరోసిస్‌ను తరిమికొట్టినం. ఫ్లోరోసిస్ మట్టుబెట్టి ఇంటింటికి మంచినీరు ఇస్తున్నాం. కూసుకుంట్లను గెలిపించండి..మునుగోడును బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తమన్నారు.

**కోమటిరెడ్డి బ్రదర్స్ కోవర్ట్ రాజకీయాలు..**

కోమటిరెడ్డి బ్రదర్స్ కోవర్ట్ రాజకీయాలు చేస్తున్నారు. మునుగోడు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలుపలేదు. మళ్లీ ఇవాళ డబ్బులతో గెలిచేందుకు రాజగోపాల్ రెడ్డి యత్నిస్తున్నాడని మంత్రి కేటీఆర్ ఆరోపించారు. రూ.18 వేల కోట్ల రూపాయలకు మునుగోడు ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిండని మండిపడ్డారు. జానారెడ్డి, పాల్వాయి గోవర్దన్ రెడ్డి మునుగోడు తాగునీటి సమస్యను పట్టించుకోలేదు. మునుగోడు ఉప ఎన్నికలో కార్పొరేట్ కమలం గెలవాల్నా.. గరీబోళ్ల గులాబీ గెలవాల్నా ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు.తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా..? (మిగతా 2లో..)



## రాహుల్ జోడో యాత్రకు తరలిన కాంగ్రెస్ నాయకులు



మధిర అక్టోబర్ 23 (ప్రజా పాలన ప్రతినిధి) కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన జూడో పాదయాత్రలో పాల్గొనేందుకు మధిర యూత్ కాంగ్రెస్ మరియు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వెళుతున్న వాహనాల ర్యాలీని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు మేరకు తెలంగాణకు వచ్చిన రాహుల్ గాంధీ పాదయాత్రకు మధిర కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లి ఘన స్వాగతం పలికినట్లు వారు తెలిపారు. ఈ పాదయాత్రలో పాల్గొనేందుకుమధిర నియోజకవర్గ మరియు మదిర మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జూడో పాదయాత్రలో పాల్గొనేందుకు తెలంగాణ శాసనసభ పక్ష నేత శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క నాయత్వములో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ఆధ్వర్యంలో యూత్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున మధిర నుండి తరలి వెళ్లడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, కోటా దేవిడ్, షేక్ ఇస్మాయిల్, మారబత్తుల మోహన్ రావు, ఎస్ రాజేష్, నెల్లూరు విజయ్ పోచపల్లి సురేష్, ఏం జంపయ్య, కే గోపాల్ సుధాకర్ రెడ్డి, కే డేవిడ్, సురేష్, చంటి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో జల కళ..

(మొదటి పేజీ తరువాయి)

**జలకళ సంతరించుకున్న రిజర్వాయర్లు**

కృష్ణా,గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టుల్లో నీరు సంవృద్ధిగా ఉంది. ప్రాజెక్టులవారిగా పరిశీలిస్తే జూరాల రిజర్వాయర్ సామర్థ్యం 9.66 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 8.57 టిఎంసీలు ఉన్నాయి. ఇన్ ఫ్లో 216000 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 189406 ఉంది. శ్రీశైలం లో 215.81 టీఎంసీలు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 211.48 ఉంది. ఇన్ ఫ్లో 401187 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 445745 ఉంది. నాగార్జున సాగర్ ఇన్ ఫ్లో 394606 క్యూసెక్కులు ఉండగా ఔట్ ఫ్లో 394606 ఉంది. మూసీ ప్రాజెక్టు నీటి సామర్థ్యం 4.46 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 4.06 ఉంది. అలాగే ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3914క్యూసెక్కులు ఉంది. సింగూరు నీటి నిల్వ సామర్థ్యం 29.91 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 28.72 టీఎంసలకు చేరింది.అలాగే ఇన్ ఫ్లో 36000క్యూసెక్కులు,ఔట్ ఫ్లో 45200 క్యూసెక్కులు ఉన్నాయి. నిజాం సాగర్ నీటి సామర్థ్యం 17.80 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 17.66 ఉంది. అలాగే ఇన్ ఫ్లో కంటే ఔట్ ఫ్లో అధికంగా ఉంది. శ్రీరాం సాగర్ 90.31టిఎంసీల నీటి సామర్థ్యంకు సమానంగా నీరుచేరుకోగా ఇన్ ఫ్లో కంటే ఔట్ ఫ్లో అధికంగా ఉంది. మిడ్ మానేరు నీటి సామర్థ్యం 27.50 టీఎంసీలు ఉండగా ప్రస్తుతం 22.06 టీఎంససీలు ఉన్నాయి. అలాగే లోయర్ మానేరు, కడెం, శ్రీపాద రావు ఎల్లంపల్లి ప్రాజెక్టుల్లో పూర్తి స్థాయిలో నీరు చెరుకోగా ఇన్ ఫ్లో, ఓట్ ఫ్లోలు సమానంగా ఉన్నాయి. ప్రాజెక్టుల్లో ఒకవైపు వరదనీరు చేరుతుండగానే మరో వైపు దాదాపుగా అదే ప్రవాహ వేగంతో నీటిని విడుదల చేస్తూ రిజర్వాయర్ల పరిధిల్లోని గొలుసుకట్టు చెరువులు, కుంటలు,చెరువుల్లోకి నీరు తరలిస్తుండటంతో రాష్ట్రంలో కన్నుల పండుగా జలదృశ్యం ఆవిష్కరిస్తుంది. రైతన్నల ఆశలు చిగరిస్తున్నాయి.

## హరితహరం మొక్కను తొలగించిన వ్యక్తికి జరిమానా విధించిన మున్సిపల్ సిబ్బంది

కోరుట్ల,అక్టోబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల పట్టణంలోని ఇందిరా రోడ్ లో నాటిన హరితహారం మొక్కలలో ఒక మొక్కని గోయల్ సాయి అనే వ్యక్తి తొలగించినందుకు అతనికి మున్సిపల్ సిబ్బంది 5000 జరిమానా విధించారు. మరియు అతని చేత ఐదు మొక్కలు నాటించారు. కావున హరితహారం లో నాటిన మొక్కలను ఎవరు తొలగించకూడదని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హరితహరం ఇంఛార్జి హేమంత్ మునిసిపల్ సిబ్బంది నరేష్ పాల్గొన్నారు.




మీరు ఇల్లు / స్థలం కొనాలనుకుంటున్నారా...
లేదా అమ్మాలనుకుంటున్నారా?
అయితే ....
ఈ ప్రకటన మీకోసమే
సంప్రదించండి
8886911944


# హైకోర్టు ఉత్తర్వులతో హరివిల్లు పునః ప్రారంభం

## జిల్లా అటవీ శాఖ అధికారి అవాస్తవ ఆరోపణలు

## హరివిల్లు వ్యవస్థాపకుడు గంగాధర్ రావు



వికారాబాద్ బ్యూరో 23 అక్టోబర్ ప్రజా పాలన : హైకోర్టు ఉత్తర్వులతో హరివిల్లును త్వరలో పునః ప్రారంభం చేయనున్నామని హరివిల్లు వ్యవస్థాపకుడు గంగాధర్ రావు అన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి హరివిల్లు పై అవాస్తవ ఆరోపణలు చేశారని విమర్శించారు. ఆదివారం హరివిల్లులో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హరివిల్లు వ్యవస్థాపకుడు గంగాధర్ రావు మాట్లాడుతూ అనంతగిరి కొండల సమీపంలో హరివిల్లును స్థాపించి పర్యాటకులను సంతోషపెట్టడమే లక్ష్యం అన్నారు. బతుకు బతికించు అనే ఆలోచనతో స్థానికులకే ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు నా మానస పుత్రిక అయిన హరివిల్లును కొనసాగిస్తున్నానన్నారు. లాభాపేక్ష లేకుండా హరివిల్లు కొనసాగిస్తూ సమీప గ్రామాల నిరుద్యోగ సమస్యను కొంతలో కొంతైనా తీరుస్తున్నాననే సంతోషం కలుగుతుందని వివరించారు. పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడమే లక్ష్యమని వెల్లడించారు. హరివిల్లును స్థాపించాలని ఎన్నో సంవత్సరాల నుండి నా మనసులో నుండి వచ్చిన ఆలోచన అని చెప్పారు. అందుకు తగిన చక్కని ఆహ్లాదకర వాతావరణం అనుకూలంగా ఉండే ప్రాంతం అనంతగిరి కొండల సమీపంలో ఉన్న కొండాపూర్ గ్రామానికి చెందిన భూములను కొన్నాను అన్నారు. 17.7 ఎకరాల భూమిని హరివిల్లు అవసరాలకు ఉపయోగిస్తున్నారని స్పష్టం చేశారు. హరివిల్లును పర్యాటకుల ఆదరణ పొందేందుకు అహర్నిశలు కష్టపడుతున్నానని స్పష్టం చేశారు. హరివిల్లుకు పర్యాటకుల సందర్శన ఎక్కువ మొత్తంలో అయితే వచ్చే ఆదాయాన్ని హరివిల్లు అభివృద్ధికి ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. హరివిల్లులో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగినా వెంటనే పోలీసులు, ఎక్సైజ్, అటవీ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సందర్శించి పరిశీలించుకోవచ్చని తెలిపారు. జిల్లా అధికారులు ఎవరు వచ్చినా వారిని సకల మర్యాదలతో సత్కరించే బాధ్యత నాదని గుర్తు చేశారు. హరివిల్లుకు సంబంధించి జిల్లా అధికారులు ఎలాంటి పక్కా సమాచారం లేకుండా రాకపోకలకు ఆటంకం కలిగించడం భావ్యం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. హరివిల్లు కు సంబంధించి ఎలాంటి సమాచారం కావాలని జిల్లా అధికారులు అడిగితే వెంటనే పక్కా ఆధారాలతో మీ ముందు ఉంటానని భరోసా కల్పించారు. పరోపకారాయ ఫలంతివృక్షః పరులకు సహాయ పడాలనే లక్ష్యమే హరివిల్లు స్థాపన. ఎంత కూడా పెట్టామన్నది కాదు ఎంతవరకు నిరుద్యోగ సమస్యను తీర్చడంలో తన వంతు పాత్ర ఎంత అనే ఆలోచనే హరివిల్లు లక్ష్యం. హైకోర్టు ఉత్తర్వులతో హరివిల్లు పునః ప్రారంభించుటకు అనుమతి లభించిందని హర్షం వ్యక్తం చేశారు. హైకోర్టు ఉత్తర్వులను మీడియాకు చూపిన హరివిల్లు వ్యవస్థాపకుడు గంగాధర్ రావు.

# తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ ను నియమించాలి



శంకరపట్నం అక్టోబర్ 23 ప్రజాపాలన: ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా లో ఆదివారము రోజు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ ప్రధానమైన డిమాండ్లు చేశారు... భారతదేశ నూతన పార్లమెంటు భవనానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పేరును పెట్టాలని డిమాండ్ చేశారు... తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కమిషన్ చైర్మన్ ను నియమించాలని డిమాండ్ చేశారు... తెలంగాణ రాష్ట్రంలో దళిత జనాభా ప్రతిపాదికన ఎస్సీ రిజర్వేషన్స్ 15 నుండి 23% పెంచాలని డిమాండ్ చేశారు... భారతదేశ కరెన్సీ నోటు పై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని డిమాండ్ చేశారు.. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.... గత 40 సంవత్సరాల నుండి ప్రభుత్వ భూములను దున్నుకుంటున్న దళితులకు శాశ్వత ప్రాతిపాదికన పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు... ఇట్టి సమస్యలన్నింటిపైన ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మరియు జిల్లాల వ్యాప్తంగా దళిత మహా పాదయాత్ర చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు ముందుగా కరీంనగర్ జిల్లా లోని అన్ని మండలాలను కలుపుకొని పాదయాత్ర చేపడతామన్నారు ఇట్టి కార్యక్రమం తేదీలను త్వరలో ప్రకటిస్తామని చెప్పారు తదనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం లో నూతనంగా చేరికలు తీసుకున్నారు జాతీయ ఉపాధ్యక్షులు.. మామిడిపల్లి బాపయ్య.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ..మేడి మహేష్...రాష్ట్ర ఉపాధ్యక్షులు .కల్వల రామచంద్రం ..రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ.. మొగరం రమేష్.. రాష్ట్ర మహిళా నాయకురాలు మరియు జిల్లా మహిళా అధ్యక్షురాలు.. సుంచు లత శ్రీ ...గారి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా... గరిగే ప్రభాకర్... జిల్లా ఉపాధ్యక్షులుగా ..కనకం విద్యాసాగర్.. టీగుట్ల రమేష్.. బూర్ల మొగిలి... జిల్లా కార్యదర్శిగా ...నల్లాల శ్రీనివాస్ ..జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా... కుంభాల లత ..కేశవపట్నం మండల అధ్యక్షులుగా... గొట్టే అర్జున్ ..కేశవపట్నం మండల ప్రధాన కార్యదర్శిగా... దేవనూరి కుమారస్వామి ...గారిని నియమించడం జరిగింది .సంఘం బలోపేతం కోసం వీరంతా కృషి చేయాలని కోరడం జరిగింది... ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ ఇంచార్జ్ వంతడుపుల దిలీప్ కుమార్....జిల్లా నాయకులు గడ్డం అనిల్ కుమార్... గంభీరావుపేట స్వర్ణ... దేవనూరి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రా పార్టీల్లేవు.. లోకల్ పార్టీల్లేవు




తెలంగాణ రాష్ట్ర సమితిని .. భారత్ రాష్ట్ర సమితిగా మార్చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్యమైన మార్పులు కనిపిస్తున్నాయి. ఇప్పటి వరకూ ప్రభావవంతంగా ఉన్న తెలంగాణ సెంటిమెంట్.. ఒక్క సారిగా వెనక్కిపోయింది. ఇక ముందు తెలంగాణ మాత్రమే ఎజెండాగా తీసుకుని చేసే రాజకీయం జరగదని అనుకోవచ్చు. స్వయంగా కేసీఆర్ భారత రాష్ట్ర సమితి ద్వారా ఇతర రాష్ట్రాల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. మరి ఇప్పుడు ఇతర రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు ముఖ్యంగా ఏపీలో ఉన్న పార్టీలు తెలంగాణలో పోటీ చేయడానికి సిద్ధమవుతాయా ? ఈ విషయంలో టీడీపీ, వైఎస్ఆర్‌సీపీ ఏమనుకుంటున్నాయి..? ఇప్పటి వరకూ ఈ రెండు పార్టీలు తెలంగాణ రాజకీయాలపై ఎందుకు స్పందించలేదు ?ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత కూడా తెలంగాణలో తెలుగుదేశం పార్టీ చురుకుగా రాజకీయాలు చేసింది. కానీ కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ దెబ్బకకు పార్టీ నేతలంతా టీఆర్ఎస్‌లో చేరడంతో ఆ పార్టీ బలహీనపడింది. ఏపీలో పార్టీని గెలిపించుకోవడానికి చంద్రబాబునాయుడు తెలుగుదేశంపై దృష్టి సారించలేదు. దాంతో 2018 ఎన్నికల తర్వాత తెలుగుదేశం పార్టీ పూర్తిగా కదలిక లేకుండా ఉండిపోయింది. ఇక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ... ప్రారంభంలో తెలంగాణలో మంచి క్రేజ్ ఉండేది. జగన్ పార్టీ పెట్టిన సమయంలో తెలంగాణలో కూడా ఓదార్పు యాత్ర చేశారు. ఆయనకు మంచి ఆదరణ లభించింది. కానీ ఉద్యమం.. రాష్ట్ర విభజన తర్వాత ఆయన పూర్తిగా తెలంగాణ రాజకీయాలకు దూరమయ్యారు. తాము తెలంగాణలో రాజకీయాల్ని పూర్తిగా వదిలేశామని కొన్ని సందర్భాల్లో సీఎం జగన్ కూడా ప్రకటించారు. తెలంగాణలో టీడీపీ, వైఎస్ఆర్‌సీపీలను ఆంధ్రాపార్టీలన్న ముద్రను టీఆర్ఎస్ నేతలు వేశారు. తెలంగాణ ప్రజలకు మళ్లీ ఆంధ్రోళ్లను నెత్తిన పెట్టుకుంటారా అని టీఆర్ఎస్ నేతలు సెంటిమెంట్‌ను పండించడం వల్లే గత ఎన్నికల్లో కేసీఆర్ రెండో సారి విజయం సాధించారన్న విశ్లేషణలు చాలా వచ్చాయి. ఆ రెండు పార్టీలు యాక్టివ్ అయితే సెంటిమెంట్ పెరిగి టీఆర్ఎస్‌కు మేలు జరుగుతుందనే వాదన ఉంది. అయితే ఇప్పుడు టీఆర్ఎస్ స్వయంగా తెలంగాణ అనే కవచాన్ని వదిలేసి జాతీయ రాజకీయాల్లోకి వెళ్లిపోయింది. ఇప్పుడు ఆంధ్రా పార్టీల్లేవు.. లోకల్ పార్టీల్లేవు. ఎవరు ఎక్కడైనా పోటీ చేయవచ్చు. మీరెలా మా రాష్ట్రానికి వస్తారని టీఆర్ఎస్ నేతలు ప్రశ్నించలేరు. అలా ప్రశ్నిస్తే వారు పెట్టినజాతీయ పార్టీకి అర్థం లేకుండా పోతుంది. తెలుగుదేశం పార్టీకి ఎంత మంది నేతలు రాజీనామా చేసినా.. చంద్రబాబు పార్టీ పదవుల్ని భర్తీ చేస్తూ వస్తున్నారు. ప్రస్తుతం పార్టీ అధ్యక్షునిగా బక్కని నరసింహులు ఉన్నారు. చంద్రబాబు తెలంగాణపై హోప్స్ వదులుకోలేదని.. మంచి అవకాశం కోసం చూస్తున్నారని టీడీపీ నేతలు చెబుతున్నారు. అదే నిజమైతే.. ఇప్పటి కన్నాగొప్ప అవకాశం మళ్లీ రాదు. తెలుగుదేశం పార్టీకి.. తెలంగాణ బీసీ వర్గాల్లో మంచి ఆదరణ ఉంది. మంచిఓటు బ్యాంక్ ఉంది. వారందర్నీ మళ్లీ పార్టీ వైపు రప్పించుకోగలిగితే.. మళ్లీ బలంగా ఉనికిని చాటవచ్చని టీడీపీ నేతలంటున్నారు. ఈ అంశంపై చంద్రబాబు ఆలోచనలు ఎలా ఉన్నాయో స్పష్టత లేదు. వైఎస్ఆర్‌సీపీకి కూడా తెలంగాణలో పోటీ చేసిన 2014లో మంచి ఓటు బ్యాంక్‌ఉంది. ఖమ్మం జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు..పార్లమెంట్ స్థానం కూడా గెల్చుకుంది. అయితే ఆ తర్వాత రాజకీయాలను విరమించుకున్నారు. ఇప్పుడు మారుతున్న పరిస్థితుల్లో ఆ పార్టీ ఏం చేస్తుందన్నది సస్పెన్స్ గామారింది. తెలంగాణలోపోటీ చేస్తారా లేకపోతే జగన్ సోదరి పెట్టుకున్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీకి మద్దతిస్తారా అన్నది స్పష్టతలేదు. ఇప్పటికైతే... బీఆర్ఎస్ ఏపీలోకి రావడంపై స్పందించారు కానీ.. తెలంగాణలో మళ్లీ అడుగుపెట్టడంపై వైసీపీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. మొత్తంగా తెలంగాణలో ఆంధ్రా పార్టీలు అనే ఓ భావన పటాపంచలు అయింది. ఏపీలోని పార్టీలు కూడా ఇప్పుడు తెలంగాణలో అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చు. ఈ విషయంలో ఎవరు ముందుకొస్తారు..? ఎవరు విజయం సాధిస్తారు ? అనేది ముందు ముందు తెలుస్తుంది.

## మర్రిగూడను అభివృద్ధి చేస్తాం..

## బీజేపీని నమ్మి మోసపోవద్దు: మంత్రి హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

శివన్నగూడెం చెరువులో నీళ్ళు పోయించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలిపారు.తెలంగాణ పథకాలవల్ల భూమి విలువ ఎంతో పెరిగిందన్నారు. తెలంగాణ ఎంత బాగుపడ్డదో మీ కళ్ళ ముందే కనిపిస్తుందని చెప్పారు. అప్పట్లో తెలంగాణ కోసం మేము రాజీనామా చేస్తే.. బీజీపీ కిషన్ రెడ్డి రాజీనామా చేయలేదని మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. మర్రిగూడ దిక్కు మర్రిచూడని రాజగోపాల్ రెడ్డికి మనం ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు.మంచి మనసున్న మర్రిగూడెం ప్రజలకు అదృష్టంకొద్దీ తాను ఇన్‌చార్జిగా వచ్చానని వ్యాఖ్యానించారు. మీ గ్రామ ప్రజలంతా గ్రామాన్ని అభివృద్ధి చేయాలని కోరుతున్నారని, అంతకుమించి ఏమీ అడగటం లేదని మంత్రి చెప్పారు. నేను మీకిచ్చే హామీ ఒక్కటేనని, మూడు నెలలకు ఒకసారి మీ ఊరుకు వస్తానని, అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణలో ఉన్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా?

(మొదటి పేజీ తరువాయి)

అని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ఇప్పటివరకు 50 వేల వరకున్న రైతు రుణాలు మాఫీ చేసినం. త్వరలో మిగతా రుణాలు మాఫీ చేస్తం. మోదీ పాలనలో రూపాయి విలువ దారుణంగా పడిపోయింది. పెట్రోలో, డీజిల్ ధరలు విపరీతంగా పెంచేశారు. రాజగోపాల్ రెడ్డికి ఓటేస్తే సిలిండర్ ధరను రెండు వేలు చేస్తడన్నారు.గట్టుప్పల్ ను కొత్త మండలంగా ఏర్పాటు చేసిన సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో రోడ్ షోకు తరలివచ్చారు.

## మిషన్ భగీరథ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మల్లాది వాసుప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్న మిషన్ భగీరథ సిబ్బంది



మధిర రూరల్ అక్టోబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) మధిర మున్సిపాలిటీలో మంచిగా ఉన్న రహదారులను మిషన్ భగీరథ పైపులైను వేసే సిబ్బంది ధ్వంసం చేయటం వల్ల ప్రభుత్వంపై ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందని కౌన్సిలర్ మల్లాది వాసు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో ఉన్న పదవ వార్డులో పైప్ లైన్ పేరుతో నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ధ్వంసం చేయటంపై ఆయన సంబందిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు అడ్డగోలుగా సిమెంట్ రోడ్డు ధ్వంసం చేయటం పట్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందన్నారు. మున్సిపాలిటీ అనుమతి లేకుండా రహదారులను ఎలా ధ్వంసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. మిషన్ భగీరథ పైపులైన్ వేసే సిబ్బంది ఇష్టానుసారంగా రహదారులు ధ్వంసం చేయటం వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అయన తెలిపారు. పట్టణంలో మిషన్ భగీరథ సిబ్బంది ధ్వంసం చేసిన రహదారులను తక్షణమే పునర్నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

### కేశవపట్నం లో లంపి చర్మ వ్యాది నివారణ టికాలు

శంకరపట్నం అక్టోబర్ 23 ప్రజాపాలన:శంకరపట్నం మండలంకేశవపట్నం గ్రామ రైతులకు మరియు పాడి రైతు లు రేపు సోమవారం రోజున ముద్ద చర్మ వ్యాధి నివారణ కొరకై పశువులకు చూడి పశువులు మినహా అన్ని పశువులకు ప్రభుత్వ పశువుల దవాఖానాలోవైద్య అధికారి ఆధ్వర్యంలో టీకాలు వేయబడును కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని వ్యాధి నివారణకు తోడ్పడాలని కేశవపట్నం పాల కేంద్రం నిర్వాహకులు తేలిపారు ,

## పేకాట రాయుళ్లు అరెస్టు

మధిర రూరల్ అక్టోబర్ 23 (ప్రజాపాలన ప్రతినిధి) మండలం లోని నిధానపురం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 5 గురు వ్యక్తులను ఆదివారం మధిర రూరల్ పోలీసులు పట్టుకొని వారి వద్ద నుండి ఆరు వేల వంద రూపాయల నగదు సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని రూరల్ ఎస్సై నరేష్ తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా జోదంగానే కోడిపందాలు కానీ జరిగితే వెంటనే 100కి కానీ పోలీస్ స్టేషన్కు కానీ సమాచారం అందించాలని ఆయన కోరారు. సమాచారం అందించిన వ్యక్తులు వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన పేర్కొన్నారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### హైదరాబాద్‌లో పెరిగిన బాణసంచా ధరలు

హైదరాబాద్: నగరంలో టపాసుల ధరలు మోతమోగిస్తున్నాయి. గత ఏడాదితో పోలిస్తే బాణసంచా ధరలు 40 శాతం పెరిగాయి. దీపావళి అనగానే ఎవరికైన గుర్తుకు వచ్చేది టపాసులే. ఈసారి మాత్రం ధరలు భారీగా పెరిగాయి. దీంతో వినియోగదారులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ సందర్భంగా వ్యాపారులు మాట్లాడుతూ.. తయారు చేసే కంపెనీలు కూడా తగ్గడంతో.. ప్రొడక్షన్ తగ్గిపోయిందని.. ట్రాన్స్‌పోర్టు చార్జీలు పెరగడంతో టపాసుల ధరలు 25 నుంచి 40 శాతం పెరిగాయని చెప్పారు. సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం గ్రీన్ క్రాకర్స్ వచ్చాయని, దానివల్ల ముడిసరుకు ధర పెరిగిందన్నారు.

## నిధులు దుర్వినియోగం చేసిన కార్యదర్శి ని సర్వీస్ నుంచి తొలిగింపు



పాలేరు అక్టోబర్ 23 ప్రజా పాలన ప్రతినిధిగతంలో రూ.31 లక్షల ఇంటి పన్నులు దుర్వినియోగం పై కేసు నమోదు. స్వాహ చేసిన నిధులు రికవరి చేసిన తరువాత సర్వీస్ నుంచి తొలిగింపు. నేలకొండపల్లిఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో నిధుల దుర్వినియోగం కు పాల్పడ్డ పంచాయతీ పూర్వపు కార్యదర్శి రామ నరేష్ ను ఎట్టకేలకు సర్వీస్ నుంచి తొలిగించారు. గతంలో ఎంపీడీవో కె. జమలారెడ్డి ఫిర్యాదు మేరకు నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు కూడ నమోదైంది. వివరాలు ఇలా ఉ న్నాయి. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ గా పని చేసిన రామ నరేష్ 2019 నుంచి మేజర్ పంచాయతీ కార్యదర్శి గా పని చేస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ వరకు కొనసాగారు. నేలకొండపల్లి పంచాయతీలో పని చేసిన కాలంలో ఇంటి పన్నులు ప్రజల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.31 లక్షలు పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా, దుర్వినియోగం కు పాల్పడ్డారు. ముర్వినియోగం విషయం తెలుసుకున్న మండల అధికారులు. గత నెలలో రామ నరేష్ కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్, (పంచాయతీ విభాగం) ఆదేశాల మేరకు ఎంపీడీఓ కె. జమలారెడ్డి నేలకొండపల్లి పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. జిల్లా, మండల అధికారులు అంతర్గత విచారణలో నిధుల దుర్వినియోగం వెలుగులోకి వచ్చింది. దీంతో సదరు కార్యదర్శి రామ నరేష్ మూడు పర్యాయాలు గా పంచాయతీలో స్వాహా చేసిన నిధులను జమ చేశారు. దుర్వినియోగం చేసిన నిధులు జమ చేసిన కొంత కాలం తరువాత రామ నరేష్ ను సర్వీస్ నుంచి తొలిగిస్తూ ఉత్తర్వలు జారీ చేశారు. గత నెలలోనే సర్వీస్ నుంచి తొలిగించిన విషయం ను అధికారులు గోప్యంగాఉంచటంతో పలు అనుమానాలకు తావిస్తోంది. తాజాగా సర్వీస్ నుంచి తొలిగించిన విషయం సోషల్ మీడియా లో వైరల్ అవుతుండంతో చర్చంశనీయంగా మారింది. ఈ విషయం పై జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్ ను వివరణ కోరగా నేలకొండపల్లి పూర్వపు కార్యదర్శి,రామ నరేష్ ను సర్వీస్ నుంచి తొలిగించినట్లు తెలిపారు.

### ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ అనురాధ ఎంపీపీ వజ్జా రమ్య..



పాలేరు అక్టోబర్ 23 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోనిమంద్రాజుపల్లి గ్రామంలో సి డి సిచైర్మన్ నెల్లూరు లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ అంబికా హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ రెద్యం నాగ నర్సిరెడ్డి వారి సౌజన్యంతో గ్రామంలోని రైతు వేదికలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, సర్పంచ్ నెల్లూరి అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీ డి సి చైర్మన్ నెల్లూరు లీలా ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ అంబికా హెల్త్ కేర్ ఆర్గనైజేషన్ చైర్మన్ రెడ్డెం నాగ నర్సిరెడ్డి కి డాక్టర్స్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు భవానీ హాస్పిటల్, శ్రీ విజయ లక్ష్మి హాస్పిటల్, అక్షయ కంటి హాస్పిటల్, శ్రీ పెరంబదూర్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్స్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జా శ్రీనివాస రావు, మరికంటి రేణు బాబు, వార్డు సభ్యులు తోళ్ళ బుచ్చాలు, తుమ్మా ఉపేందర్ అవుట వీరబాబు గ్రామ పంచాయతీ సిబ్బంది రోగులు తదితరులు పాల్గొన్నారు.

### తేనెటీగల దాడిలో ఒకరు మృతి.. మరికొందరికి గాయాలు



మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలంలో విషాదం చోటు చేసుకుంది, దహన సంస్కారాలకు వెళ్లిన గ్రామస్థులపై తేనెటీగలు దాడి చేయడంతో ఒకరు మృతి చెందగా మరో 12 మందికి గాయాలయ్యాయి. మండలంలోని బబ్బెరచెల్క గ్రామానికి చెందిన కొండపర్తి చంద్రకాంత(70) అనే మహిళ మృతి చెందింది. ఆమెకు దహన సంస్కారాలు చేసేందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శ్మశాన వాటిక వద్దకు వెళ్లారు. ఈ సమయంలో తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేయడంతో గ్రామస్థులంతా పరుగులు తీశారు. తేనెటీగల దాడిలో దేవులవాడ గ్రామానికి చెందిన బొల్లంపల్లి బాపు(62) అనే వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు. మరో 12 మందికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరిని చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

### ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



శంకరపట్నం అక్టోబర్ 23 ప్రజాపాలన:%ు% 20 ప్రపంచకప్ లో భాగంగా ఈ రోజు అత్యంత ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్ లో దాయాది పాకిస్తాన్ పై బారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందిన సందర్భంగా కేశవపట్నం కు చెందిన ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రం లోని అంబెడ్కర్ విగ్రహం వద్ద బాణా సంచా పేల్చి యువకులు సంబరాలు చేసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏనుగుల అనిల్ ,ఆదర్శ యూత్ అధ్యక్షుడు బొంగొనిఅభిలాష్ ,సుధీర్ ,మధు ,శివ ,తదితరులు పాల్గొన్నారు .

### టపాసులు అమ్మే దుకాణాల యజమానులు భద్రతా ప్రమాణాలు పాటించాలి షాబాద్ సీఐ గురువయ్య గౌడ్




చేవెళ్ల అక్టోబర్ 23 (ప్రజా పాలన):దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటు చేసిన నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి, లేనట్లయితే చర్యలు తప్పవు. ప్రతీ దుకాణం ముందు ఇసుక బకెట్ లు, వాటర్ డ్రమ్ము, ఫైర్ సేఫ్టీ సిలిండర్ పెట్టుకోవాలి. దుకాణాలకు దుకాణాలకు మధ్య దూరం పాటించాలి. అగ్ని ప్రమాదం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రజలు తమ ఇంటివద్ద తగిన జాగ్రత్తలు పాటిస్తూ టపాసులు కాల్చుకోవాలి, పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో మాత్రమే టపాసులు కాల్చుకోగలరు. ప్రతి ఒక్కరు దీపావళి ని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి అనిప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రస్మ నాయకుల పై విద్యార్థి సంఘాల నిరసన

**విద్యార్థి సంఘాల పై చేసిన అసత్య ఆరోపణలను ఖండించిన ఐక్య విద్యార్థి సంఘాలు**



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 23, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా ట్రస్మ నాయకులు జిల్లాలోని విద్యార్థి సంఘాల నాయకుల పై చేసిన అసత్య ఆరోపణలని తీవ్రంగా ఖండిస్తూ జిల్లా కేంద్రంలోని అంబెడ్కర్ చౌరాస్తా లో ఆదివారం నిరసన తెలియజేశారు. అనంతరం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చి పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్న తీరును ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్తున్న విషయాన్ని జీర్ణించుకోలేకనే విద్యార్థి సంఘాలపై అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తూ పోలీస్ కమిషనర్ ను కలవడం పై నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలోని ఎన్ని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు లోబడి పని చేస్తున్నాయో ? ఎన్ని యాజమాన్యాలు జీవో ఎంఎస్ నెంబర్ వన్ ప్రకారంగా పనిచేస్తున్నాయా ? ఎన్ని పాఠశాలలకు ఫైర్ సేఫ్టీ, పొల్యూషన్ కంట్రోల్ సర్టిఫికెట్స్ ఉన్నాయో ? తెలియాజేయాలి, కనీస వేతనాలు కూడా ఉపాధ్యాయులకు చెల్లించని ఈ యాజమాన్యాలు విద్యార్థి సంఘాలపై అసత్య ఆరోపణలు మానుకోవాలని డిమాండ్ చేశారు, కొన్ని పాఠశాలలకు ఒక బిల్డింగ్ లో అనుమతి ఉంటే రెండు బిల్డింగుల్లో తరగతులు నిర్వహిస్తున్నాయని ఇది ఎలా న్యాయమని ఐక్య విద్యార్థి సంఘాలుగా ట్రస్మ వారిని వివరణ కోరుతున్నామని అన్నారు. శనివారం ట్రస్మా వాళ్ళు కొన్ని కుల సంఘాలు వాటి అనుబంధ విద్యార్థి సంఘాలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలను వేధిస్తున్నాయని అనడం సిగ్గుచేటని ఏ ఒక్క విద్యార్థి సంఘం కూడా ఏ యాజమాన్యాన్ని వేధించింది లేదని, వేధించినట్లు నిరూపిస్తే ఎలాంటి చర్యలకైనా సిద్ధమని తెలియజేస్తున్నాం అని అన్నారు.ట్రస్మ నాయకులు చేస్తున్న అసాంఘిక అక్రమ కార్యకలాపాలకు విద్యార్థి సంఘాలుగా అడ్డుగా ఉన్నాయని, ఉద్దేశపూర్వకంగానే విద్యార్థి సంఘాల నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేశారని, ప్రైవేట్ యాజమాన్యాల లాగా విద్యార్థి నాయకులు ఎవరు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, ఫైనాన్స్ వ్యాపారాలు చేయడం లేదని విమర్శించారు. కనీసం కరోనా ఆపత్కాల సమయంలో జిల్లా ట్రస్మా క్రింది స్థాయి ఉద్యోగులను ఆదుకోలేకపోయిందని అలాంటి మీరు విద్యార్థి సంఘాలను ఎలా విమర్శిస్తారు అని అన్నారు.

విద్యార్థి సంఘాల పై చేసిన ఆరోపణలను విరమించుకొని బేషరతుగా క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ప్రైవేట్ పాఠశాలల అక్రమాల పై త్వరలో పోలీస్ కమిషనర్ తో పాటు జిల్లా విద్యా శాఖ అధికారి, ఫైర్ సేఫ్టీ అధికారి, జిల్లా రవాణా శాఖ అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తోట రాజేష్ పి డి ఎస్ యు, చిప్పకుర్తి శ్రీనివాస్ టి వి యు వి,జమ్మిడి గోపాల్ ఏన్ ఎస్ ఎఫ్,బచ్చలి ప్రవీణ్ కుమార్ వి జే ఎస్,చేరలా వంశీ టి పి వి ఎస్,వడ్ల కొండ సంజయ్ ఎం ఎస్ ఎఫ్,జాగిరి నరేందర్ ఎన్ ఎస్ ఎఫ్,పైతర్ సాగర్ జె ఎ సి నాయకులు, జీలకర శంకర్ ఏం ఆర్ పి ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
ఆంధ్ర ప్రదేశ్ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | ALLADI PUNNA RAO | 9440524478 | VIZAG-NORTH ASSEMBLY CONSTITUENCY |
| 2 | GURAJALA SRINIVAS | 9441503772 | BAPATLA ASSEMBLY CONSTITUENCY |
| 3 | GUDURU SEETHAMAHALAXMI | 9701488194 | VEMURU ASSEMBLY CONSTITUENCY |
| 4 | G.MANORANJAN | 9866377475 | VSP-SOUTH ASSEMBLY CONSTITUENCY |
| 5 | DR. PEDDAPALLI APPARAO | 9246616864 | CHODAVARAM ASSEMBLY CONSTITUENCY |
| 6 | DR. PM RAJU | 9948298328 | VIZAG- EAST ASSEMBLY CONSTITUENCY |
| 7 | N.SANDHYA | 7798832998 | BHIMLI ASSEMBLY CONSTITUENCY |
| 8 | VISWANATH.V | 7396969069 | NANDIGAMA ASSEMBLY CONSTITUENCY |
| 9 | P.VENKATA LAKSHMI | 7989397525 | CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY |
| 10 | SN.DR.M.VENKATESHWARA RAO | 9885111978 | VIZAG ASSEMBLY CONSTITUENCY |
| 11 | A. RAMADEVI | 9494153247 | PONNUR ASSEMBLY CONSTITUENCY |
| 12 | A.SREEDHAR | 9491664469 | TENALI ASSEMBLY CONSTITUENCY |
| 13 | I.SUBHAS CHANDRA BOSE | 8897415430 | ANAPARTHI ASSEMBLY CONSTITUENCY |
| 14 | PEDDAPALLI PARVATHI | 9246616864 | MADUGULA ASSEMBLY CONSTITUENCY |
| 15 | SMT. M SWARUPA RANI | 9948298328 | PENDURTHI ASSEMBLY CONSTITUENCY |
| 16 | K.VARAPRASADA RAO | 9440320562 | REPALLE ASSEMBLY CONSTITUENCY |
| 17 | Y.BHUPATHI RAO | 7893413727 | CHIRALA ASSEMBLY CONSTITUENCY |
| 18 | UNDAVALLI SRINIVASA RAO | 89853 63226 | ANNAKAPALLI ASSEMBLY CONSTITUENCY |
| 19 | P.PARAMASIVAN | 9440077239 | TIRUPATI ASSEMBLY CONSTITUENCY |
| 20 | M.RAJENDRA PRASAD | 99488 87983 | VIZAG - WEST ASSEMBLY CONSTITUENCY |

# ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 24, అక్టోబరు 2022


## జెన్‌కో ప్రైవేటీకరణ ఎవరి కోసం ?

గౌతమ్ అదానీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కృష్ణపట్నం, గంగవరం పోర్టులను అప్పగించింది. అదానీకి ఇండోనేషియాలో సొంత బొగ్గు గనులున్నాయి. సొంత షిప్పులున్నాయి. ఇప్పుడు జెన్‌కోను కూడా అప్పగిస్తే అదానీ విద్యుత్ రేటు ఎంత చెల్లించమంటే రాష్ట్ర ప్రభుత్వం అంత చెల్లించాల్సిందే. అందుకే మోడీతో జగన్‌పై వత్తిడి తీసుకొచ్చి మరీ అదానీ జెన్‌కోను కైవసం చేసుకోబోతున్నాడు. వేల కోట్ల రూపాయల ప్రజల ఆస్తులను ఈ విధంగా కార్పొరేట్లకు అప్పగించడానికి సి.ఎం కు ఎవరు అధికారం ఇచ్చారు ! ? విద్యుత్ నేడు నిత్యావసర సరుకు. ఆహార సరుకుల కంటే విద్యుత్ అవసరం నేడు పెరిగింది. ఒకప్పుడు విద్యుత్ కొరత తీవ్రంగా ఉండేది. 2017, ఆగష్టు 17వ తేదీన మన దేశంలో విద్యుత్ ఉత్పత్తి మిగుల్లో ఉందని ప్రధాని మోడీ ప్రకటించారు. నేడు విద్యుత్ మిగులులో ఉన్నా ప్రజలు కొనుక్కోలేని స్థితికి నెట్టబడుతున్నారు. దానిలో భాగమే విద్యుత్ ప్రైవేటీకరణ. నెల్లూరు జిల్లాలోని దామోదరం సంజీవయ్య విద్యుత్ జెన్‌కో అత్యంత ఆధునిక థర్మల్ ప్లాంట్. దేశంలో వున్న అతి కొద్ది ఆధునిక థర్మల్ ప్లాంట్లలో ఇది ఒకటి. 2022, అక్టోబర్ 27న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జెన్‌కో మూడవ యూనిట్ ఉత్పత్తిని ప్రారంభించబోతున్నారు. ఇదే జెన్‌కో ఆపరేషన్ మరియు మెయిన్‌టినెన్స్ 25 సంవత్సరాల లీజుకు బిడ్లను రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 20 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నోటిఫికేషన్ జారీ చేసింది. జెన్‌కోను ముస్తాబు చేసి గౌతమ్ అదానీ లేదా వారి బినామీకి అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేస్తున్నది. దామోదరం సంజీవయ్య జెన్‌కోపై సలహా కోసం అదానీ కంపెనీ ఆడిట్ విభాగానికి చెందిన కన్సల్టెన్సీ కంపెనీకి అప్పగించింది. రాష్ట్రంలోని గ్రీన్ ఎనర్జీ పేరుతో రూ.45 వేల కోట్ల సోలార్ విద్యుత్ కంపెనీల నిర్మాణం కూడా అదానీకి అప్పగించేందుకు ఎ.పి క్యాబినెట్ ఆమోదించింది. ఆంధ్రప్రదేశ్‌ను అదానీప్రదేశ్‌గా మార్చే ప్రయత్నం ఇది. దీనికి వ్యతిరేకంగా అక్టోబర్ 17న నెల్లూరు జెన్‌కోకు వచ్చిన ఎమ్.డి ని కార్మికులు ఘెరావ్ చేశారు. జెన్‌కోకు నష్టాలు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించిందని ఎమ్.డి కార్మికులకు సంజాయిషీ ఇచ్చారు. ఇది పచ్చి అబద్ధం. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ యావత్తును ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించింది. కార్పొరేట్లకు అత్యధిక లాభాలు రాబట్టడం కోసమే మోడీ ప్రభుత్వం ప్రజలకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం చేసింది. రానున్న కాలంలో ప్రజలపై విద్యుత్ భారాలు భారీగా పెరుగుతాయి. మోడీ వత్తిడికి లొంగి రాష్ట్ర ప్రజల సొమ్ము 21 వేల కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం హారతి పళ్లెంలో పెట్టి మరీ అదానీకి అప్పగించబోతున్నది. దామోదరం సంజీవయ్య జెన్‌కో థర్మల్ ప్లాంట్‌లో ఉత్పత్తి వ్యయం ఒక యూనిట్‌కు సుమారు 5 రూపాయలు అవుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం బయట ప్రైవేటు సంస్థల నుంచి యూనిట్ 7 రూపాయల నుంచి 20 రూపాయల వరకు ఖర్చు చేసి కొంటున్నది. రాష్ట్ర ప్రభుత్వం తమ చేతిలోని విద్యుత్ ఉత్పత్తిని ప్రైవేటు వారికి అప్పగించడం, ప్రైవేటు వారి నుంచి రెండు, మూడు రెట్లు అదనంగా ఖర్చు చేసి కొనడం తెలివితక్కువ పని కాదా!? ఆంధ్రప్రదేశ్‌లో జెన్‌కోలు అత్యంత సమర్థవంతంగా నడుస్తున్నాయి. 2000 సంవత్సరంలో ప్రైవేటు జెన్‌కోలతో నాటి టిడిపి ప్రభుత్వం చేసిన తప్పుడు పవర్ పర్చేజింగ్ అగ్రిమెంట్లు (పిపిఎ) వల్లనే విద్యుత్ ఛార్జీలు భారీగా పెరిగాయి. సిపిఎం, వామపక్షాల నాయకత్వంలో ప్రజలు రాష్ట్రమంతా 6 మాసాల పాటు విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేక పోరాటం సాగించారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఈ ఉద్యమాన్ని బలపరచింది. ఈ ఉద్యమం ఆఖరులో బషీర్‌బాగ్ కాల్పుల్లో ముగ్గురు అమరులయ్యారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు తగ్గించక తప్పలేదు. 2004లో వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రకటించింది. దాని తరువాత ఇరవై సంవత్సరాలు విద్యుత్ ఛార్జీలు పెరగలేదు. నేటికీ వ్యవసాయ ఉచిత విద్యుత్ కొనసాగుతున్నది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు విద్యుత్ సంస్కరణలను మొండిగా అమలు చేయాలనే ప్రయత్నంలో భాగమే జెన్‌కో ప్రైవేటీకరణ. గౌతమ్ అదానీకి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కృష్ణపట్నం, గంగవరం పోర్టులను అప్పగించింది. అదానీకి ఇండోనేషియాలో సొంత బొగ్గు గనులున్నాయి. సొంత షిప్పులున్నాయి. ఇప్పుడు జెన్‌కోను కూడా అప్పగిస్తే అదానీ విద్యుత్ రేటు ఎంత చెల్లించమంటే రాష్ట్ర ప్రభుత్వం అంత చెల్లించాల్సిందే. అందుకే మోడీతో జగన్‌పై వత్తిడి తీసుకొచ్చి మరీ అదానీ జెన్‌కోను కైవసం చేసుకోబోతున్నాడు. వేల కోట్ల రూపాయల ప్రజల ఆస్తులను ఈ విధంగా కార్పొరేట్లకు అప్పగించడానికి సి.ఎం కు ఎవరు అధికారం ఇచ్చారు!? ఐదు సంవత్సరాలపాటు మేనేజర్లుగా పాలించడానికే అధికారమిచ్చారు. అంతేగాని రాష్ట్ర సంపదను అమ్మడానికి కాదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆస్తులకు ఓనర్ కాదు. 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (వ్యాపారాన్ని సులభతరం చేయడం) లో రాష్ట్రం వరుసగా మూడవ సంవతర్సం కూడా ఫస్ట్ వచ్చిందని గొప్పలు చెప్పుకుంటున్నారు. రాష్ట్ర సంపదను అమ్మడం గొప్పతనం కాదు. మరో వైపున 6 షుగర్ ఫ్యాక్టరీలను మూసివేశారు. చిట్టివలస జూట్‌మిల్లును మూసివేశారు. డెయిరీలను మూసివేశారు. పారిశ్రామికీకరణ అంటే ప్రైవేటుపరం చేయడం లేదా మూసివేయడం అనే అర్థం వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2014 నుంచి అనేక రాష్ట్రాల్లో విద్యుత్ సంస్కరణలను అమలు చేయాలని ప్రయత్నించి ఘోరంగా విఫలమయింది. మోడీ నియోజకవర్గం వారణాసిలో విద్యుత్ పంపిణీని టాటా కంపెనీకి అప్పగించాలని ప్రయత్నించింది. కార్మికులు, అధికారుల ఐక్య పోరాటంతో యు.పి ప్రభుత్వం తోక ముడిచింది. యు.పి, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భారీ పోరాటాలు జరిగాయి. విద్యుత్ సవరణ బిల్లును నాలుగు సార్లు కేంద్ర బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ప్రతిపక్షాల తీవ్ర వ్యతిరేకతతో విరమించుకోవాల్సి వచ్చింది. గతంలో కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహారాష్ట్ర, ఢల్లీ రాష్ట్రాల్లో చేతులు కాల్చుకుంది. అక్కడి తమ ప్రభుత్వాలను కోల్పోవాల్సి వచ్చింది. ఎ.పి లో జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం మొండిగా విద్యుత్ సంస్కరణలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. కార్మికులు, రైతులు, ప్రజలు ఉద్యమాలు చేపట్టడం అనివార్యం.

# మనోభావాలు ముఖ్యమా లేక జీవకోటి, మనుషుల ప్రాణాలు, పర్యావరణం ముఖ్యమా?

దీపావళి టపాసులు పేల్చ రాదని ఢిల్లీ ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టుకు వెళ్ళిన మనువాదులు, సుప్రీంకోర్టు తీర్పును గౌరవించడం లేదు. టపాసులు బదులు లడ్డూలు పంచుకొని సంతోషాన్ని ప్రకటించండి అని చెప్పడాన్ని మనువాదులు స్వాగతించ లేకపోయారు. బౌద్ధ ఆరామం సాకేత్ కూలగొట్టిన ప్రాంతంలో అయోధ్యలో రామాలయం కట్టవచ్చని తీర్పు చెప్పిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రంజన్ గగోయ్ తీర్పును స్వాగతించారు గాని, పర్యావరణానికి సంబంధించిన తీర్పును మాత్రం మనువాదులు స్వాగతించ లేకపోతున్నారు. ఆ తర్వాత మాజీ జస్టిస్ రంజన్ గొగోయ్ గారు బిజెపి కోటాలో రాజ్యసభ సభ్యత్వం పొందినారు.



**దీపావళి ఒక్కరోజున వచ్చేది మాత్రమే కాలుష్యమా?**

ఖచ్చితంగా కాదు. ఆధునిక జీవనం పేరుతో ప్రతీరోజూ కాలుష్యాన్ని మతస్థుడు సృష్టిస్తున్నాడు. మనిషి అవసరాలకు సంబంధించిన పనుల వలన కాలుష్యం తయారవుతుంటే, విలాసవంతమైన లైఫ్ స్టైల్ వలన చాలా ఎక్కువ కాలుష్యం తయారు అవుతుంది. భవిష్యత్తులో మననంతా కొద్దిపాటి జీవన విధానాన్ని ఎంచుకుంటేగానీ బతకలేని పరిస్తితి ఖచ్చితంగా వస్తుంది. దీపావళి కాలుష్యం కార్బన్ డయాక్సైడ్ వంటి గ్రీన్ హౌస్ గ్యాసెస్ తో కాదు. ఆ ఒక్కరోజు రిలీజ్ అయ్యే %జూ%2 తో కొంపలు అంటుకుపోవు. బాణాసంచా కాల్చడం వల్ల వచ్చే ప్రధాన సమస్య ఏమిటంటే 2.5 పార్టిక్యులేట్ మేటర్. అదీ తక్కువ సమయంలో ఎక్కువ పీల్చాల్సిరావడం. ప్రతీరోజు మన బుగ్గపై సున్నితంగా తక్కువ ఫోర్స్ తో తాకితే ఏమీ అనిపించదు. అదే పది రెట్ల ఫోర్స్ తో ఒకేసారి గూబ పగలకొడితే, గూబ గుయ్యిమంటుంది. రోజూ తక్కువ మోతాదులో పీల్చే కాలుష్యమూ, ఒకేసారి ఎక్కువ మోతాదులో పీల్చే కాలుష్యమూ ఒకటి కాదు. 2.5 పర్టిక్యులేట్ మ్యాటర్ అంటే గాలిలో ఉండే దుమ్ము, ధూళి, రసాయన కణాలుగా చెప్పవచ్చు. ఇవి 2.5 మైక్రాన్లకన్నా చిన్నవి. వెంట్రుక మందంలో 30వ వంతుగా ఉంటే.. మనం శ్వాస పీల్చుకున్నప్పుడు ఊపిరితిత్తుల్లోని లోపలి భాగాల్లోకి చొచ్చుకెళతాయి. వాటి కారణంగా ఆస్తమా, అలర్జీలు, న్యుమోనియా, కళ్లు, ముక్కుకు సంబంధించిన వ్యాధులతో పాటు గుండె జబ్బులు, ఊపిరితిత్తుల కేన్సర్ వంటివి కూడా వచ్చే ప్రమాదం ఉంటుంది. పీఎం2.5 పార్టికల్స్‌ను కేన్సర్, గుండె జబ్బులకు కారణంగా ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ కేన్సర్ రీసెర్చ్ ప్రకటించింది. "ప్రతీ సంవత్సరం బాణా సంచా కాలుస్తున్నాము. మాకు కేన్సర్ రాలేదే" అని కొందరికి అనిపించవచ్చు. సిగరెట్ తాగి కేన్సర్ రాని వారు చాలామంది ఉంటారు. అలాగని సిగరెట్ తాగడానికి కేన్సర్ రావడానికి సంబంధం లేదని తీర్మానం చేయడం తప్పు. బాణాసంచా కాలుష్యం పీల్చే వెయ్యి మందితో, పీల్చని వెయ్యిమందిని పోల్చి లెక్కలు కట్టడం సైంటిఫిక్ స్టడీ అవుతుంది. మన వ్యక్తిగత అభిప్రాయలు సార్వజనీన సత్యాలు కావని ఇప్పుడైనా అర్థం చేసుకుందాం.

**పరిమితి ఎంత?**

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం పీఎం2.5 పరిమితి 24 గంటల సమయంలో 25 మైక్రోగ్రాములు/క్యూబిక్ మీటర్ మాత్రమే. అదే భారత ప్రభుత్వం నిర్ధారించిన ప్రమాణాల మేరకు 60 మైక్రోగ్రాములు/క్యూబిక్ మీటర్ ఉండవచ్చు. కానీ పాముబిళ్ల నుంచి విడుదలవుతున్నది ఏకంగా '64,500 మైక్రోగ్రాములు/క్యూబిక్ మీటర్' విడుదల అవుతుంది. క్రాకర్స్ అన్నింటిలో తక్కువగా చిచ్చుబుడ్ల నుంచి విడుదలవుతున్నది. అది కూడా 4,860 మైక్రోగ్రాములు/క్యూబిక్ మీటర్ కావడం గమనార్హం.

సాధారణ జనానికి ఇదంతా తెలియకపోవచ్చు గానీ, ప్రభుత్వ అధికారులకు తెలుసు కాబట్టి, కనీసం బాగా ఎక్కువ 2.5%జూఎ% విడుదలచేసే పాముబిళ్లలు, 1000 వాలాలూ లక్ష్మీ అవుట్లు కంప్లీట్ గా ప్రభుత్వాలు నిషేధించడం లేదు. లక్ష్మీ బాంబులు 1,000 ఒకేసారి కాల్చితే 48 సెకన్లలో 300 సిగరెట్ల నుండి వచ్చే పొగకు సమానం. 500 సిగరెట్లు తాగితే ఊపిరితిత్తులకు ఎంత నష్టమో ఒక పాము బిళ్ళ ఒకసారి కాల్చితే అంత నష్టం. చిన్నపిల్లలకు ఇవన్నీ తెలీవు. అగ్గిపుల్ల వెలిగిస్తే, బుస్ మని పాము వస్తుందని చప్పట్లు కొట్టి సంబరపడిపోతారు. కానీ జరిగే హాని ఆగదు. కావాలని పీల్చినా, అమాయకంగా పీల్చిన విషవాయువు ఎఫెక్ట్ ఒకేలా ఉంటుంది. ఇప్పుడు పిల్లలకు నేర్పవలసింది బాణాసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు కాదు, పర్యావరణాన్ని కాపాడటం. బుద్ధిని ఉపయోగించి సంతోషాన్ని వ్యక్తం చేయడానికి పండగలు ఏ విధంగా నిర్వహించాలో ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించడం. రెండు గంటలే కాల్చమని సుప్రీంకోర్టు తీర్పు ఇస్తుందా? ఆలెడీ కాలుష్యం ఎక్కువ ఉన్న మహానగరాల్లో క్రాకర్స్ బ్యాన్ చేస్తుందా? నన్నే కంట్రోల్ చేస్తుందా! చూడు రాత్రంతా కాల్చి నా ప్రతాపం చూపిస్తాను అనుకుంటే నష్టపోయేది మనందరమూ. ముఖ్యంగా చాలా సున్నితంగా ఉండే చిన్న పిల్లలు. ఒకవేళ ఇతరులు కాల్చినా, బయట ఉన్న ఆ కాలుష్యాన్ని పీల్చేయకుండా తలుపులు మూసుకొని ఇంటిలోనే ఉండండి. స్నేహితుల్ని, రిలేటివ్స్ నీ కలవడం, రుచికరమైన ఆహారం తినడం, సరదాగా గడపడం, దీపపు వెలుగుల్ని ఆస్వాదించడం ఇదీ దీపావళి అంటే. దీపావళి అంటేనే దీపాల వరస.

**సనాతంలో మందుగుండు సామాగ్రి కాల్చడం ఉందా?**

14 వ శతాబ్దానికి ముందు ఈ దేశంలో బాణాసంచా లేదు. అంతకు ముందే చైనాలో వాడకంలో ఉన్నది. నిన్నగాక మొన్న పుట్టిన బాణాసంచాకీ, సనాతన ధర్మానికీ, దీపావళికీ ఏ సంబంధమూ లేదు. 1940 లో అయ్యా నాదర్, షణ్ముగ నాదర్ లు శివకాశీ సాక్షిగా, దీపావళీకి బాణాసంచాకి లింక్ పెట్టారు. అప్పటి నుండే ఈ లేలేత పిల్ల ఆచారం మొదలయ్యింది. వాళ్ళ వ్యాపారం కోసం దీపావళితో బాణాసంచాకి లింక్ ఉందని నమ్మించారు కాబట్టి, "మా మతం మీద దాడి'' అని కొందరు గుడ్డలు చించుకుంటున్నారు. వీళ్ళను ఇలాగే వదిలేస్తే "వేదాల్లో కూడా బాణా సంచా ఉందని, కృష్ణుడు సిసింద్రీలు వేసాడనీ, రాముడు చిచ్చు బుడ్లు కాల్చాడని'' వాట్సాప్ లో ఫార్వార్డ్ మెస్సేజులు పెట్టేస్తారు. పర్యావరణం ఈరోజే గుర్తు వచ్చిందా?'' అనేవాళ్ళు మీ ఇంట్లో తలుపులు వేసుకొని పాము బిళ్ళలు వెలిగించుకొని ఆనంద పడండి. ఎలక్షన్ లో గెలిచిన, ప్రత్యర్థి ఓడిపోయిన, మనిషి చంపబడిన, కారణం ఏదైనా సరే బాణసంచా కాలిస్తేనే మజా వస్తుందనే తంతు అర్థం పర్థం లేనిది. చిన్నప్పుడు చదువుకున్న ఆణిముత్యాల పద్యాలు ఒకసారి మననం చేసుకుంటే పర్యావరణం బాగుపడుతుంది.


**బేతాళ సుదర్శనం,రాష్ట్ర అధ్యక్షులు**
**ఆలిండియా దళిత రైట్స్ ఫోరమ్.**
**భారతీయ బౌద్ధ మహాసభ**
**సమతా సైనిక్ దళ్.**
**9491556706**


# సంక్షోభంలో బ్రిటన్

రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యంగా ప్రపంచ దేశాలపై ఒకప్పుడు పెత్తనం చలాయించిన బ్రిటన్ ఇప్పుడు సొంత ఇంటినే చక్కదిద్దుకోలేక చతికిలపడిపోతోంది. ఆర్థిక సంక్షోభం అంతకంతకూ విస్తరించి రాజకీయ అనిశ్చితితో కొట్టుమిట్టాడుతోంది. నాలుగు నెలల కాలంలో ఇద్దరు ప్రధానులు, నలుగురు ఆర్థిక మంత్రులు, ముగ్గురు హోంశాఖ మంత్రులు పదవులను వీడాల్సి వచ్చిందంటేనే అక్కడ పరిస్థితి ఎంత హీనంగా ఉందో అర్థం చేసుకోచ్చు. అధికార పగ్గాలు చేపట్టిన కేవలం 44 రోజుల్లోనే బ్రిటన్ ప్రధానమంత్రి పదవికి లిజ్ ట్రస్ రాజీనామా చేసిన నేపథ్యంలో ఇప్పుడు అందరి ముందూ ఒకే ప్రశ్న ఉదయిస్తోంది. మాజీ సూపర్ పవర్ సంక్షోభ సుడిగుండం నుంచి గట్టెక్కే వీలుందా? లేదా మొత్తానికే కుప్పకూలిపోనుందా? బ్రిటన్‌లో ఐదేళ్లకు ఒకసారి సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి. ఈ లోగా ప్రధానమంత్రులు పాలనా పగ్గాలు వదిలేస్తే వారి స్థానంలో అధికార పక్షం నుంచి మళ్లీ నేతను ఎన్నుకుంటారే మినహా తాజాగా ఎన్నికలు జరపరు. లిజ్ ట్రస్ గద్దె దిగడంతో ఆమె స్థానంలో అధికార కన్సర్వేటివ్ పార్టీ ఈ నెల 28న కొత్త నేతను ఎన్నుకోనుంది. అయితే రోజులు గడుస్తున్న కొద్దీ దేశంలో తీవ్రమవుతున్న ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలన్నదే బ్రిటన్ ముందున్న అతి పెద్ద సవాలు.

వాస్తవానికి కోవిడ్ ముందు నుంచే ప్రపంచమంతటా సంక్షోభ మేఘాలు ఆవరించి వున్నాయన్నది యథార్థం. ప్రత్యేకించి కార్పొరేట్ కంపెనీలకు ప్రజల సంపదను అడ్డుఅదుపు లేకుండా దోచిపెట్టేస్తున్న పెట్టుబడిదారీ దేశాల్లో ప్రమాదకరమైన దుస్థితి నెలకొంది. బ్రెగ్జిట్ తదనంతర పరిణామాలతో బ్రిటన్ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అయిపోయింది. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏం ప్రయోజనం. బ్రిటన్ ప్రస్తుత పరిస్థితి ఇదే. సెప్టెంబరులో మినీ బడ్జెట్ ప్రవేశపెడుతున్న సమయంలోనే ముందున్నది ముసళ్ల పండుగేనని అర్థమైపోయింది. 2023లో బ్రిటన్ వృద్ధి రేటు 0.3 శాతంగా ఉంటుందని అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనా వేసింది. మమ్మల్ని మించిన శక్తివంతులెవరంటూ విర్రవీగిన 'రాచరిక' బ్రిటన్ ఆర్థిక మాంద్యం కోరల్లో చిక్కుకుందన్నదానికి ఇది చాలు. బ్రిటన్ సంక్షోభాన్ని బ్రెగ్జిట్ మరింత తీవ్రతరం చేసింది. బహుళ జాతి సంస్థలు (ఎంఎన్‌సిలు) బ్రిటన్ బ్యాంకుల్లో ఉన్న ఒక ట్రిలియన్ పైగా డాలర్ల మొత్తాన్ని ఇతర దేశాలకు తరలించేయడంతో పాటు, కరెన్సీలో మార్పుల వల్ల ఆర్థిక సంస్థలు తీవ్ర లిక్విడిటీ సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి రావడంతో 2019 ఏప్రిల్ నుంచి బ్రిటన్‌లో గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కుదించుకుపోయాయి. స్థిరాస్థి మార్కెట్ కుప్పకూలింది. బ్రిటన్‌తో పాటు యూరప్ దేశాలన్నింటిలోనూ వృద్ధి రేటు తిరోగమనం పట్టింది. ఈ పరిస్థితులన్నీ 2022 నాటికి ఆర్థికం అధఃపాతాళానికి




చేరడానికి దారితీశాయి. రష్యా-ఉక్రెయిన్ ఘర్షణల నేపథ్యంలో యుద్ధోన్మాద నాటోలో సభ్యదేశంగా ఉన్నందున ఉక్రెయిన్‌కు రక్షణ సామగ్రి, ఆయుధాలు సమకూర్చడం వంటి చర్యలతో బ్రిటన్ ప్రజలపై ఆరు నెలల్లోనే 50 బిలియన్ డాలర్ల భారం పడింది. పాలకుల అనాలోచిత నిర్ణయాలు పరిస్థితిని పెనం మీద నుంచి పొయ్యిలో పడేలా చేశాయి. ఈ ఏడాది సెప్టెంబరులో ప్రవేశపెట్టిన మినీ బడ్జెట్ దానికి ఉదాహరణగా ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఉపాధి కల్పించి ప్రజల ఆదాయాలను పెంచడం మానేసి..దానికి బదులుగా వడ్డీ రేట్లు తగ్గించి ప్రజలకు రుణాలిస్తే కొనుగోలు శక్తి పెరిగిపోతుందనే 'పెట్టుబడిదారీ' ఆశలతో అన్నీ బెడిసికొట్టాయి.

కారుమబ్బులు కమ్మేసిన బ్రిటన్‌లో ఇప్పుడు లిజ్ ట్రస్ స్థానంలో రిషి సునక్ వచ్చినా...బోరిస్ జాన్సనే తిరిగొచ్చినా ఆర్థిక వ్యవస్థ గాడిన పడే మార్గాలన్నీ మూసుకుపోయాయి. ఉపాధి కల్పన, వేతనాల పెంపు వంటి చర్యలతోనే ఆర్థికం కాస్తయినా కోలుకునేది. బ్రిటన్ లాంటి దేశాల పంథానే మన దేశంలోని పాలకులు అనుసరిస్తుండటం ఆందోళనకరం. నోట్ల రద్దు, జిఎస్‌టి వంటివి కొన్ని ఉదాహరణలు మాత్రమే. ప్రజల సంపదను ప్రయివేటుకు కట్టబెట్టడం వంటి విధానాలు విడనాడి, డిజిటిల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా వంటి ప్రచారార్భాటపు చర్యలు మాని ఇప్పటికైనా ఉపాధి కల్పనపై మోడీ సర్కార్ దృష్టి సారించాలి. కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పేరుకుపోయిన లక్షలాది ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి. గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయకుండా దానిని పట్టణాలకూ విస్తరింపజేయాలి. ప్రజల ఆర్థిక స్థితి మెరుగు పడితేనే దేశ ఆర్థిక స్థితి ఆరోగ్యంగా ఉంటుంది.

## ఉచిత పోలీసు శిక్షణకు దరఖాస్తులు చేసుకోండి: బెల్లంపల్లి జిఎం బి, దేవేందర్



బెల్లంపల్లి అక్టోబర్ 23 ప్రజా పాలన ప్రతినిధి: ఉచితంగా పోలీస్ శిక్షణ పొందగోరె వారు దరఖాస్తులు చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జి ఎం. జి, దేవేందర్ తెలిపారు.సింగరేణి కాలరీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత పోలీస్ రిక్రూట్ వెంట్ శిక్షణకు ప్రిలిమినరీ పరీక్షలో ఉతీర్ణులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ జి, దేవేందర్ శనివారం తెలిపారు. స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు,అభ్యర్థులకు 3నెలల పాటు అల్పాహారం తో కూడిన ఈవెంట్స్, రాత పరీక్షల శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు . ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు ఈ నెల 29 వ తేదీ లోగా జీ ఎం కార్యాలయం లోని పర్సనల్ డిపార్ట్మెంట్ లో దరఖాస్తులు అందజేయాలని కోరారు. దరఖాస్తు ఫారం తో పాటు హాల్ టికెట్, ప్రిలప్రిలిమినరీ అర్హతపత్రం జతచేయాలని తెలిపారు.

## రైల్వే క్యాజువల్ కాంట్రాక్టు,ఆల్ హమాలీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి

**దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి డిమాండ్**



మంచిర్యాల టౌన్, అక్టోబర్ 23, ప్రజాపాలన: తెలంగాణ రైల్వే క్యాజువల్ కాంట్రాక్టు, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు ఆధ్వర్యంలో ఆదివారం రోజున తాండూర్ మండల కేంద్రంలో పలు సమస్యలు పరిష్కరించాలని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద సంస్థ రైల్వే. ఈ రైల్వే సంస్థలో వివిధ విభాగలలో కాంట్రాక్టు పద్ధతి ద్వారా లక్షల మంది కార్మికులు పని చేస్తున్నారు.కార్మికులు కస్టపడి పని చేస్తూ రైల్వే సంస్థకు లాభాలు తెస్తుంటే, కార్మికులకు మాత్రం కనీస వేతనాలు , పి ఎఫ్, ఈ ఎస్ ఐ, యూనిఫామ్, ఐడి కార్డులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని వెంటనే పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మయ్య, శ్రీకాంత్, నవీన్, సురేష్, బాలరాజ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30వ వరకు డాటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 22, ప్రజాపాలన :జాతీయ పంచాయతీ అవార్డులకు జిల్లాలోని గ్రామాల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు జిల్లాలోని 311 గ్రామపంచాయతీల పూర్తి వివరాలతో డాటా అప్లోడ్ విధానాన్ని పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమీషనర్ పి. రామారావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి.శేషాద్రితో కలిసి డి.ఎల్.పి.ఓ.లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులతో జాతీయ పంచాయతీ అవార్డులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ పంచాయతీ అవార్డుల కొరకు జిల్లాలో మండలానికి 2 చొప్పున 20 గ్రామాలను ఎంపిక చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని రంగాలలో ముందున్న ఉత్తమ గ్రామాలను గుర్తించాలని, ఈ నెల 30వ తేదీ లోగా జిల్లాలోని 311 గ్రామపంచాయతీల డాటా ఎంట్రీ పూర్తి చేసి ఫ్రీజ్ చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఎల్.పి.ఓ.లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కార్యవర్గ సభ్యులుగా మేడి రాంబాబు..



తల్లాడ, అక్టోబర్ 23 (ప్రజాపాలన న్యూస్) :- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తల్లాడ నినాదం న్యూస్ రిపోర్టర్ మేడి రాంబాబు నియమితులయ్యారు. ఖమ్మంలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మూడో మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీలో జిల్లా కార్యవర్గ సభ్యులుగా రాంబాబు నియమితులయ్యారు.

# ఐదు రోజుల పండుగ 'దీపావళి'..



హిందువుల పండుగలలో దీపావళి ప్రత్యేకమైంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని జరుపుకుంటారనేది పురాణ ప్రాశస్త్యం.హిందువుల పండుగలలో దీపావళి ప్రత్యేకమైంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని జరుపుకుంటారనేది పురాణ ప్రాశస్త్యం. దీపావళి పండుగ అనగానే మనం తెలియకుండానే చిన్నతనంలోకి వెళ్లి పోతాం. కొన్ని ప్రాంతాల్లో దీపావళిని అయిదు రోజుల పండుగగా జరుపుకుంటారు. ఆశ్వయుజ బహుళ త్రయోదశితో ప్రారంభమైన దీపావళి వేడుకలు, కార్తీక శుద్ధ విదియ 'భగినీహస్త భోజనం'తో ముగుస్తాయి.

ధన త్రయోదశి

ఆశ్వయుజ బహుళ త్రయోదశినే ధన త్రయోదశిగా జరుపుకుంటారు. ఇంటిని శుభ్రం చేసి, వాడని పాత సామాన్లను శుభ్రం చేస్తారు. కొత్త వెండి, బంగారు ఆభరణాలు ఈ రోజున పూజలో పెడితే ధనలక్ష్మి అష్టైశ్వర్యాలను ప్రసాదిస్తుందని నమ్ముతారు. అందుకే ఈ రోజున ధనలక్ష్మీ, కుబేరులను భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. బంగారం, వెండి కాకుండా ధన త్రయోదశి రోజు ఏ వస్తువు కొనుగోలు చేసి శుభం జరుగుతుందంటారు. అమృతం కోసం దేవతలు క్షీరసాగరాన్ని మథించినప్పుడు ధన త్రయోదశి రోజునే లక్ష్మీ దేవి ఉద్భవించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. అందుకే ఈ రోజున తనను పూజించిన వారికి లక్ష్మీదేవి అనుగ్రహిస్తుంది. ఏ వస్తువు ఇంటికి తెచ్చినా అది అమృతభాండం అవుతుంది.

ధన్వంతరి జయంతి

ఆరోగ్యానికి, ఔషధాలకి అధిపతి అయిన ధన్వంతరి జయంతి కూడా ఈ రోజే. ఆరోగ్యమే మహాభాగ్యం.. అలాంటి మహాభాగ్యానికి అవసరమైన ఔషధకర్త ధన్వంతరి. ఆయన కూడా క్షీరసాగర మథనంలో లక్ష్మీ దేవి, కామధేనువు, కల్పవృక్షం, ఐరావతం లాంటి దివ్యశక్తులతోపాటు ధన్వంతరి ఆవిర్భవించాడు. ఒక చేతిలో అమృత భాండం, మరొక చేతిలో ఆయుర్వేద గ్రంథంతో పాల సముద్రం నుంచి తరలివచ్చాడు. అందుకే ఆరోగ్యం కోసం, అనారోగ్యాల నుంచి శీఘ్ర ఉపశమనం కలగడానికి ఈ రోజు ధన్వంతరిని కూడా పూజిస్తారు . ధన్వంతరి కూడా శ్రీమన్నారాయణుని అంశని, ధన్వంతరిని పూజిస్తే లక్ష్మీదేవి సంతోషించి అనుగ్రహిస్తుందని అంటారు. అందుకే ఆయుర్వేద వైద్యులు చికిత్స ప్రారంభించేటప్పుడు ధన్వంతరిని స్మరించుకుంటారు. ధన త్రయోదశి ఆరోగ్యాన్ని, మహాభాగ్యాన్ని కూడా కలిగిస్తుంది.

చతుర్దశి– నరక చతుర్దశి

దీపావళి ముందు రోజు నరక చతుర్దశి. ఈ రోజు స్నానం చాలా పుణ్యప్రదమని హిందువుల విశ్వాసం. తెల్లవారుజామునే లేచి, నరకాసురుని బొమ్మని చేసి కాలుస్తారు. వంటికి నువ్వుల నూనె పట్టించి, తలంటుకుని, నీటిలో ఆముదపు చెట్టు కొమ్మతో కలయ తిప్పి స్నానం చేస్తారు. కొన్ని ప్రాంతాలలో ఆడపడుచులు పుట్టింటికి వచ్చి తండ్రి, అన్నదమ్ములకు కుంకుమ బొట్టు పెట్టి, నూనెతో తలంటి హారతి ఇస్తారు. ఈ సమయంలో ఆడపడుచులకి ఆశీస్సులు, కానుకలు అందజేస్తారు. అందుకే సాధారణంగా ఈ పండుగకి కుటుంబ సభ్యులంతా కలుస్తారు. కొత్త దుస్తులు ధరించి నరకాసురుని వధ జరిగినందుకు ఆనందంగా టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకుంటారు.

దీపావళి అమావాస్య

ఆశ్వయుజ అమావాస్య రోజునే దీపావళి పండగ. పూర్తి అమావాస్య నాడు జరుపుకునే పండగలు రెండు ఉన్నాయి. అవి మహాలయ అమావాస్య, రెండు దీపావళి. స్య! భాద్రపద బహుళ అమావాస్య మహాలయ అమావాస్య, ఆశ్వయుజ బహుళ అమావాస్య దీపావళి. రాత్రివేళలో ఈ పండగను జరుపుకుంటారు. ఇంటిని శుభ్రం చేసి, రకరకాల పండి వంటలు తయారుచేస్తారు. సంధ్యా సమయంలో గోగు కర్రలకు గుడ్డ పీలికలతో కాగడాలు కట్టి, వెలిగించి, గుమ్మాల్లో నేల మీద కొడుతూ... 'దిబ్బి దిబ్బి దీపావళి, మళ్ళీ వచ్చే నాగులచవితి, పుట్ట మీద జొన్నకర్ర, పుటుక్కు దెబ్బ! అని పాడతారు. గోగు కర్రల్ని ఎవరూ తొక్కని చోటవేసి, వెనక్కి తిరిగి చూడకుండా కాళ్లు కడుక్కుని లోపలికి వెళ్లి శుభానికి మిఠాయి తింటారు. ఇలా చేస్తే పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని నమ్మకం. తర్వాత ఇంటిని దీపాలతో అలంకరిస్తారు. మట్టి ప్రమిదలు, నువ్వుల నూనె వాడటం మంచిది. లక్ష్మీదేవికి ఇష్టమైన నువ్వుల నూనెతో దీపాలు వెలిగిస్తే అమ్మ అనుగ్రహం లభిస్తుంది. గుమ్మం, తులసి దగ్గర మాత్రం తప్పనిసరిగా మట్టి ప్రమిదలో నువ్వుల నూనె లేదా ఆవు నేతితో దీపాలు వెలిగించాలి. ప్రదోష సమయంలోనే లక్ష్మి దేవి పూజ చేస్తారు. ధనలక్ష్మి పూజ ఈ రోజు చేస్తే ధన ధాన్యాలు, అష్టైశ్వర్యాలు సంప్రాప్తిస్తాయి. దీపావళి రోజున లక్ష్మీపూజతో తమ వ్యాపారం వృద్ధి చెందుతుందని వ్యాపారులు నమ్ముతారు. కొత్త బంగారు, వెండి ఆభరణాలు పూజలో పెడితే శుభప్రదం.

బలి పాడ్యమి

దీపావళి మర్నాడు బలిపాడ్యమి. చతుర్దశి నాడు విష్ణుమూర్తి వామనుడి రూపంలో పాతాళానికి అణిచేసిన బలిచక్రవర్తి మళ్లీ భూమీమ్మదకి తిరిగివచ్చిన రోజు ఇదేనని చెబుతారు. బలికి పూజలు చేస్తారు. మహారాష్ట్ర వాసులు ఈ రోజును 'నవ దివన్'గా భావిస్తారు. గుజరాతీయులకు ఇది ఉగాది. నందగోపాలుడు గోవర్ధన గిరినెత్తి రేపల్లె వాసులను కాపాడిన రోజూ ఇదే.

భగిని హస్త భోజనం

ఈ రోజును యమ ద్వితీయ, భాయిదూజ్‌గా జరుపుకుంటారు. పురుషులు తన సోదరి చేతి భోజనం తింటే అపమృత్యు భయాలు తొలగిపోతాయి. సూర్యభగవానుడి కుమారుడు యముడు, అతడి సోదరి యమున. యమి తన సోదరుణ్ని ఎంతగానో అభిమానించేది. నిత్యమూ తన మిత్రులతో గడుపుతూ ఎన్నిసార్లు కోరినా ఏదో ఒక పనితో క్షణం తీరికలేక సోదరికి ఇంటికి వెళ్లలేకపోయాడు. ఈ పరిస్థితిలో యమున కార్తీక శుక్ల విదియనాడు తప్పకుండా రమ్మని ఆహ్వానిస్తూ వాగ్దానం తీసుకుంటుంది. దానికి యముడు నన్నెవరూ ఇంటికి పిలవరు. అయినా నా తోబుట్టువైన ఆడపడుచు స్వయంగా, సాదరంగా ఆహ్వానించింది. కనుక వెళ్లితీరాలి అని నిర్ణయించుకుని వెళ్లాడు. అలా వచ్చిన సోదరుణ్ని చూసి సంతోషించి, అతనికి అభ్యంగనస్నానం చేయించి, తిలకం దిద్ది, స్వయంగా వండిన పదార్థాలను ప్రేమతో కొసరి కొసరి వడ్డించింది. సంతోషాంతరంగుడైన యముడు ఆమెకు వరం ఇవ్వదలిచి కోరుకోమన్నాడు. ఏటా ఆ విధంగానే వచ్చి తన ఇంట విందు స్వీకరించమని కోరింది యమున. సోదరీ, సోదరుల మధ్య అప్యాయతకు ఈ పర్వదినం ఆదర్శంగా నిలుస్తోంది.

**దీపావళిని దీపాల పండగ అని ఎందుకు అంటారు?**

దీపావళిని ప్రముఖంగా దీపాల పండగ అనికూడా పిలుస్తారు బీ హిందువులకి ఎంతో ముఖ్యమైనది ఈ పండగబీ దీన్ని దేశవ్యాప్తంగా ఎంతో ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. దీవాలి అని కూడా పిలిచే ఈ పండగ రెండు పదాలు 'దీప్' మరియు 'ఆవళి' అంటే దీపాల వరుసతో పేరుపొందింది.

దీపావళిని ఎప్పుడు జరుపుకుంటారు?

దీపావళిని అశ్విని నెలలో జరుపుకుని కార్తీక మాసంలో కూడా చాంద్రమానం ప్రకారం కొనసాగిస్తారు. నాలుగు రోజులు సాగే ఈ పండగలో ప్రతిరోజుకి ఒక ప్రత్యేకత ఉంది. పండగ ముఖ్యమైన దేవత లక్ష్మీదేవి మరియు లక్ష్మీపూజ పండగ ఉత్సవంలో ముఖ్యమైనది. ఆమె సంపదకి అధినేత్రి కావటంతో, పూజ జరిపి ఏడాదిపొడుగునా ఐశ్వర్యం వరంగా పొందాలని భావిస్తారు.

దీపావళి విశిష్టత

ఏడాదికి ఒకసారి వచ్చే ఈ పండగని దేశమంతా కలిసి జరుపుకుంటారు. పంటలు పండే రుతువు అయిపోయిందనటానికి గుర్తుగా మరియు చలికాలం ప్రారంభాన్ని ఈ పండగ సూచిస్తుంది. ఈ పండగ ముఖ్యసారం చెడుపై మంచి గెలవటం.

దీపావళి ఎందుకు జరుపుకుంటారు?

దీపావళి ఉత్సవాలకి వెనుక అనేక కథలున్నాయి. అందులో ప్రసిద్ధమైనది భగవాన్ శ్రీరాముడు రావణుడిని సంహరించి అయోధ్యకి తిరిగొచ్చాడన్న కథ. లంక రాజైన రావణుడు శ్రీరాముడి ప్రియమైన భార్య సీతను వారు వనవాసంలో ఉన్నప్పుడు అపహరించాడు. సీతను రక్షించటానికి రాముడు రావణుడిపై యుద్ధం ప్రకటించాడు. ఆ యుద్ధం పదిరోజులు సాగి చివరన రాముడు రావణుడిని ఓడించాడు.పద్నాలుగేళ్ల వనవాసం తర్వాత అయోధ్యకి తిరిగిరావటం, రావణుడిని ఓడించటం సందర్భంగా దీపావళి పండగను చేసుకుంటారు. అందుకని ఈ పండగ చెడుపై మంచి గెలవటానికి ప్రతీక.

దీపావళి వైశిష్ట్యం

మరో కథనం ప్రకారం, దీపావళిని లక్ష్మీదేవి, విష్ణుమూర్తి వివాహ సందర్భంగా జరుపుకుంటారు.శక్తికి రూపమైన కాళి అమ్మవారిని ఈ రోజున బెంగాల్ లో చాలా ప్రాంతాల్లో పూజిస్తారు. శుభప్రదంగా పూజించే వినాయకుడిని కూడా ఈ రోజున పూజిస్తారు.

దీపాల పండగ, దీపావళి

ప్రమిదలతో దీపాలను, ఎలక్ట్రిక్ లైట్లతో అలంకరించటం పండగలో ముఖ్యభాగం. ప్రతిచోటును దీపాలతో అలంకరిస్తారు. రంగురంగుల ముగ్గులు మరియు పువ్వులతో అన్నిచోట్లు మీకు రంగులతో కన్పిస్తాయి. ప్రతి మూలా, ఇల్లైనా, షాపులైనా బాగా కడిగి అలంకరిస్తారు. తోరణాలు, మండపాలను అన్నిచోట్లా చూస్తారు. ఆకాశం బాణసంచా వెలుగుల్లో, వాటి శబ్దాలతో మెరిసిపోతూ మనకు పండగ సందోహాన్ని గుర్తుచేస్తూనే ఉంటాయి. ఈ సంప్రదాయాలన్నిటికీ వెనుక చాలా కారణాలున్నాయి. దీపాలు లక్ష్మీదేవిని మన ఇంట్లోకి ఆకర్షిస్తుందని అంటారు. అదేకాక దీపాలు చీకటిని ఓడించి, తరిమేసి ఎప్పుడూ విజయం సాధిస్తుందని సూచిస్తుంది.

బాణసంచా శబ్దాలు పైలోకాల్లో ఉన్న దేవతలకి మన ఆనందోల్లాసాలను సందేశంగా పంపిస్తాయి. అది కూడా మంచి, చెడుపై విజయం సాధిస్తుందని సూచన. తాజా పూలు మరియు రంగురంగుల ముగ్గులను దేవతలను మెప్పించటానికి, మన ఇంటికి ఆహ్వానించటానికి చేస్తారు. అయోధ్య ప్రజలు నగరం మొత్తాన్ని దీపాలతో అలంకరించి శ్రీరాముడు తిరిగొచ్చాడన్న విషయాన్ని సాంప్రదాయ ఉత్సవంగా జరుపుకుంటారు.

మరో సంప్రదాయం ఏంటంటే దీపావళి నాడు పేకాడటం. దీపావళినాడు ఎవరైతే డబ్బుతో జూదం ఆడితే, వారికి ఏడాది పొడుగునా డబ్బు ఎక్కువగా లభిస్తుందని అంటారు. ఎందుకంటే లక్ష్మీ అమ్మవారు కూడా విష్ణుమూర్తితో పేక ఆడిందని అంటారు.

# కవిత... కేరాఫ్ ఢిల్లీయేనా..?

హైదరాబాద్, అక్టోబరు 23:తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు తన కుమార్తె కవితను రాష్ట్ర రాజకీయాల నుంచి దూరం పెడుతున్నారా? అందుకు అవసరమైన రంగం సిద్ధం చేసేశారా? అంటే తెరాస వర్గాలు ఔననే అంటున్నాయి. ఆమెను బీఆర్ఎస్ జాతీయ అంతర్జాతీయ మీడియా కోఆర్డినేటర్ ఢిల్లీకే పరిమితమౌతారని తెరాస వర్గాలలో చర్చ జరుగుతోంది. ఇటీవల తెలంగాణ రాజధాని హైదరాబాద్ కు ప్రపంచ గ్రీన్ సిటీ అవార్డు లభించిన నేపథ్యంలో దాదాపు 300 కోట్ల రూపాయల వ్యయంతో జాతీయ మీడియాకే కాకుండా అంతర్జాతీయ మీడియాకు కూడా అడ్వర్టైజ్ మెంట్లు ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందు కోసం ఢిల్లీలో ఆయన బస చేసిన సమయంలోనే కవితను ఆ వ్యవహారాలన్నీ సమన్వయం చేయాల్సిందిగా ఆదేశాంచారని చెబుతున్నారు. ఇందుకోసమే ఇన్ఫర్మేషన్ కమిషనర్ అరవింద్ కుమార్ ను ప్రత్యేకంగా ఢిల్లీ పిలిపించుకున్నట్లు చెబుతున్నారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్పు చేస్తూ జాతీయ పార్టీగా ప్రకటించిన అనంతరం హైదరాబాద్ కు వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డు వచ్చిన సందర్భాన్ని పూర్తిగా ఉపయోగించుకుని దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా పెద్ద ఎత్తున ప్రచారం చేసుకోవాలని కేసీఆర్ నిర్ణయించారు. దక్షిణ కొరియాలోని జెజులో జరిగిన ఏఐపిహెచ్ 2022 వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్స్ 2022లో హైదరాబాద్ మొత్తం 'వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్ 2022, లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనామిక్ రికవరీ అండ్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ విభాగంలో మరొకటి గెలుచు కుంది. దేశం మొత్తంలో ఈ పురస్కారాలకు ఎంపిక అయిన ఏకైక ఇండియన్ సిటీ హైదరాబాద్ మాత్రమే కావడం గమనార్హం. దేశంలోని నగరాలన్నిటినీ తోసి రాజని అంతర్జాతీయ అవార్డునకు హైదరాబాద్ ఎంపిక కావడం రాష్ట్ర పురోగతి, ప్రగతి పట్ల తెరస ప్రభుత్వం చూపిన శ్రద్ధ, కృషి ఉన్నాయని కేసీఆర్ చెబుతున్నారు. జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని, రాష్ట్ర రాజధానిని అగ్రభాగంలో నిలబెట్టిన తన పాలనా దక్షతకు ఈ అవార్డులే నిదర్శనమని చెబుతున్న కేసీఆర్.. ఆ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని భావిస్తున్నారు. కేవలం జాతీయ మీడియాలోనే కాకుండా అంతర్జాతీయ మీడియాలో కూడా తెలంగాణ ఘనతను చాటాలని నిర్ణయించారు.ఇందు కోసం భారీ ఎత్తున ప్రకటనలు విడుదల చేయాలని నిర్ణయించారని విశ్వసనీయ సమాచారం. దేశంలోని అన్ని నగరాల కంటే అత్యద్భుతంగా అభివృద్ధి చెందిన నగరంగా హైదరాబాద్ ఖ్యాతిని ప్రచారం చేయడం ద్వారా తన ప్రభుత్వ పని తీరును విశ్వవ్యాప్తం చేసుకునే ఉద్దేశంతో ఆయన ఉన్నారని అంటున్నారు. అలాగే జాతీయ అంతర్జాతీయ మీడియా సమన్వయ కర్తగా తన కుమార్తె కవిత హస్తినకు పరిమితం చేయడం ద్వారా లిక్కర్ స్కాం ప్రకంపనలు జాతీయ పార్టీపై ప్రబావం చూపకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అంటున్నారు.



అలాగే రాష్ట్ర రాజకీయాల నుంచి కవితను దూరం పెట్టడం ద్వారా ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ఆమెపై వచ్చిన ఆరోపణల ప్రభావం ఇక్కడ ప్రతిఫలించకుండా ఉండేందుకే కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారని తెరాస వర్గాలే చెబుతున్నాయి.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతాం: మాదగోని జంగయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 23ప్రజాపాలన ప్రతినిధి :మంచాల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాదగోని జంగయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పని చేసిన నాయకులు ఇప్పట్టి వరకు ఎవ్వరు కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయలేదు నేను కూడా రాజీనామా చేయలేదు వైయస్సార్ అభిమానులు గా వైయస్ షర్మిల వెంట నడిచారు తప్ప ఏ ఒక్క నాయకుడు వైయస్సార్ తెలంగాణ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు అన్నారు వైయస్ షర్మిల తెలంగాణ రాష్ట్రం లో అడుగు పెట్టగానే వైయస్సార్ అభిమానులకు అండగా ఉంటది అని చాలా సంతోసించం కాని అలా జరగటం లేదు వైయస్ షర్మిల పార్టీ ఏర్పాటు చేసి రెండు ఏండ్లు కావొస్తున్న ఇప్పట్టి వరకు పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం చేయక పోవటం పూర్తి స్థాయిలో పార్టీ పటిష్టం చేయక పోవటంతో వైయస్ షర్మిల పాదయాత్ర కే పరిమితం కావటంతో ఏదైనా సమస్య.ఎదురైతేకార్యకర్తలకు భరోసా కల్పించే నాయకుడే లేడు అని వైయస్సార్ అభిమానులు ఆందోళన చెందుతున్నారు నియోజకవర్గంలో వైయస్ షర్మిల చేపట్టిన పాదయాత్ర కోన సాగే వరకే వైయస్సార్ అభిమానులను గుర్తించారు తప్ప ఆ తరువాత పట్టించు కునే నాధుడే లేడు అన్నారు రంగారెడ్డి జిల్లాలో నలుగురు మహిళలు వైద్యం వికటించి చనిపోతే ఆ కుటుంబలను ఓదార్చటానికి అన్ని రాజకీయ పార్టీ నాయకులు వచ్చారు మన పార్టీ పెద్దలకు సమాచారం ఇచ్చిన ఫోన్ చేసిన స్పందించ లేదు అన్నారు కనీసం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి గారు కూడా స్పందించలేదు ఇ ఒక్క సమస్య కాదు ఏ సమస్య ఉన్న పార్టీ పెద్దలకు కార్యాలయనికి సమాచారం ఇస్తే కూడా స్పదన ఉ ఒడదు గుర్తింపు లేని నాయకులకు పదవులు ఇస్తారు మాకు తెలియకుండా పదవులు ఎలా ఇస్తారు అని నేని ప్రశ్నస్తే మాదగోని జంగయ్య గౌడ్ ని వైయస్సార్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నాను అని జిల్లా అధ్యక్షుడు మోహన్ రెడ్డి గారు వాట్సాఫ్ గ్రూపులో ప్రచారం చేస్తూ చేత నాయితే డబ్బులు ఖర్చు పెట్టుకొని పార్టీలో పని చేయండి అని అంటాడు ఇలాంటి నాయకుల ఆధ్వర్యంలో నేను షర్మిల వెంట పని చేయను నేను షర్మిల పార్టీలో పార్టీ సభ్యత్వం తీసుకోలేదు ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉన్న వైయస్సార్ అభిమానులు అందరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నే కోన సాగుతాము అతి త్వరలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో వైయస్సార్ అభిమానులతో కలిసి సమావేశం ఏర్పాటు చేస్తాను అన్నారు నా ప్రాణం ఉన్నంత వరకు వైయస్సార్ కుటుంబం కోసమే పని చేస్తాను ప్రజా సమస్యలపై ప్రభుత్వం పై పోరాటం చేస్తాను అని అన్నారు

# ఆదివాసి గిరిజన గ్రామాలకి అండగా ఉంటా

**వారి అభివృద్ధి సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తా :ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



భద్రాద్రి కొత్తగూడెం (ప్రజా పాలన) మణుగూరు మండలం లోని కూనవరం గ్రామపంచాయతీ పరిధిలోని వలన ఆదివాని గ్రామమైన రేగుల గండిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు శుక్రవారం నాడు పలు శాఖల ప్రభుత్వ అధికారులు, బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వారి సమస్యలు తెలుసుకోవడానికి క్యాంపు కార్యాలయం నుంచి రేగుల గండి వరకు బైక్ పై ప్రయాణించి ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం విస్తృతంగా పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ రేగా కాంతారావు మాట్లాడుతూమారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని గ్రామాలు అభివృద్ధికి సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి చేస్తుందన్నారు, గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులు కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని గ్రామాల అభివృద్ధి కోసం మన రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. వలన ఆదివాని గ్రామమైన రేగుల గండిలో పలు శాఖల ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలతో కలిసి పర్యటించడం జరిగింది. ప్రాథమిక పాఠశాల మరియు పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించారు. వారికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయి ఇబ్బందులను అధిగమించడానికి ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా కలెక్టర్ ఫారెస్ట్ ఉన్నత అధికారులు, సిసిఎఫ్ తో మాట్లాడి మిషన్ భగీరథ వాటర్ తీసుకురావాలి, దానితోపాటు రహదారి సౌకర్యం కరెంటు, వంటితోపాటు అనేక సమస్యలు ఉ న్నాయి, తదితర అభివృద్ధి ఏర్పాట్లపై త్వరలోనే అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి ఏర్పాటు చేస్తామన్నారు, పివి కాలనీ నుంచి ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి కరెంటు ఏర్పాటు మంజూరు చేపిస్తామన్నారు, రహదారి సౌకర్యం లేదని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని సమస్యలను ఇబ్బందులు ఏర్పడుతున్న తరుణంలో, అత్యవసర పరిస్థితులలో ఏమి వాహనాలు అందుబాటులో లేని తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు, ఈనెల 26వ తేదీ నాడు రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆటోను కొనుగోలు చేసి అందిస్తామని వారు తెలియజేయడం జరిగింది, ఇటువంటి ఆదివాని వలన గ్రామాలను ఇటువంటి గ్రామాలు ఉన్నాయో ప్రత్యేక పెట్టి అభివృద్ధి చేస్తామన్నారు, వీరు సుమారు ఇక్కడికి వచ్చి 25 సంవత్సరాలు అవుతుంది కాబట్టి వీరికి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఉండడంతో ప్రభుత్వం నుంచి రావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు, క్యాస్ట్ సర్టిఫికెట్ సంబంధించి సమస్యను పరిష్కరిస్తామన్నారు, ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం నుంచి ఆదివాసి గ్రామాలు ఏమున్నాయో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రొఫెసర్ భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లా, ఈ మూడు జిల్లాలలో ఎక్కువగా ఉన్నారు, కొంత అదిలాబాద్ జిల్లాలో వలస ఆదివాసి గ్రామాలు ఉన్నాయన్నారు, వీరందరికీ క్యాస్ట్ సర్టిఫికెట్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి, ఈ ప్రాంతంలో ప్రత్యేక గెజిట్ ఇవ్వాలని ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా గుత్తి కోయల నివాసం లేరని ఎస్టీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదని, ఈ గెజిట్ ను రాష్ట్రపతి విడుదల చేయాల్సింది ఉంటుంది, త్వరగా రీతిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి వారికి అందజేయాల్సింది గా తెలంగాణ రాష్ట్రంలో అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉ న్నటువంటి వలన ఆదివాని గ్రామాలకు సంబంధించి అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ అందుకేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరికి అడవి ప్రాంతంలో ఉన్న వారి పిల్లల భవిష్యత్తు మారాలంటే ఎడ్యుకేషన్ అందించాల్సిన అవసరం ఉ ందన్నారు.ఎందుకంటే వారికి రిజర్వేషన్లు లేవు, సర్టిఫికెట్లు లేకపోవడం వల్ల ఇబ్బందులు ఉ న్నాయి, ఇవన్నీ కూడా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి అనేక దఫాలుగా లేఖలు రాసినప్పటికీ కూడా వారు స్పందించడం లేదు తక్షణమే స్పందించాలి వీరు సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో లీగల్ గా కూడా ఆదివాసి గ్రామాల తరఫున కోర్టును కూడా సంప్రదిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం పార్టీ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారులి...

## గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్



జన్నారం, అక్టోబర్ 23, ప్రజాపాలన: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో విద్యుత్ సమస్యతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు చెందుతున్నారని, ఆ గ్రామ సర్పంచ్ జాడి గంగాధర్ పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామం పంచాయతీ పరిధిలో ఇటీవల టాక్టర్ విద్యుత్ స్తంభాన్ని అదుపుతప్పి ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం విరిగిపోయిందని, స్థానిక గ్రామంలో విద్యుత్ సమస్య తలెత్తడంతో ఆ గ్రామ సర్పంచ్ విద్యుత్ అధికారుల సహకారంతో నూతన స్తంభాన్ని వేయించి గ్రామ ప్రజల విద్యుత్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ గ్రామస్తులు సర్పంచును అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో జర్కోనీ రాజు బద్రీనాథ్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 23ప్రజాపాలన ప్రతినిధి:మునుగోడు ఉప ఎన్నికల ప్రచరంలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ రోజు మర్రిగుడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న తెరాస ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు జెర్కొని రాజు, యువజన విభాగం మంచల మండల అధ్యక్షులు బద్రినాథ్, విద్యార్థి విభాగం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,యువజన నాయకులు జాని పాష,కొంకణి విజయ్ , ప్రేమ్ కర్ణకర్,జలంధర్,మహేష్,సురేష్ ,ప్రకాష్ రెడ్డి మరియు బంటి యూత్ ఫోర్స్ సభ్యులు తదతరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు....



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 23ప్రజాపాలన ప్రతినిధి :యాచారం మండల పరిధిలోని మల్కి జు గూడ గ్రామానికి చెందిన కాం టే కార్ శ్రీనివాస్ 1992.1993 బ్యాచ్ కు చెందిన వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి పూర్వ విద్యార్థులు మానవతా దృక్పథంతో అతని కుటుంబానికి అండగా నిలవాలన నే దృఢ సంకల్పంతో ఈ రోజు శ్రీనివాస్ కుటుంబానికి తోటి మిత్రులు 72 వేల రూపాయల ఆర్థిక సాయం అతని కుటుంబానికి అందజేయడం జరిగింది. ఓయమ్మ శ్రీనివాస్ కుటుంబంతోపాటు మిత్రులకు ఎలాంటి ఆపద ఉ న్న ఎలాంటి కష్టం ఉన్న ఆదుకోవడానికి మేమందరం కట్టుబడి ఉన్నామని తెలియజేస్తున్నాం. శ్రీనివాస్ కుటుంబానికి కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటామని మిత్రులందరికీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జంగయ్య. మేడిపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి. మక్కపల్లి శ్రీనివాస. అడ్వకేట్ జైపాల్ రెడ్డి. శ్రీనివాస్ నాయక్. ఆర్టీసీ డ్రైవర్ సిహెచ్ బాలయ్య. యాచారం మండలం మాజీ సింగల్ విండో వైస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి. డి రాములు. మంజులా రెడ్డి. జ్యోతి రెడ్డి. విజయలక్ష్మి. జంగారెడ్డి. సిఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి. వి శ్రీనివాస్. జి రమేష్. విజయలక్ష్మి . తోబాటు సహకరించిన తోటి మిత్రులందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ సంగం నూతన కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 23ప్రజాపాలన ప్రతినిది:రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కమిటీని ముదిరాజ్ మహాసభ యాచారం మండల అధ్యక్షులు నీలం శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముదిరాజ్ సంగం గ్రామ శాఖ అధ్యక్షుడిగా సామ బాలకృష్ణ ముదిరాజ్ , ఉపాధ్యక్షుడిగా గుణమోని రాఘవేందర్ ముదిరాజ్ , మేకం బాలరాజ్ ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శి గుణమోని గణేష్ లతో పాటు పూర్తి స్థాయి కమిటీని నియమించారు. ఈ సందర్భంగా సామ బాలకృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకం పెట్టుకొని ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో ముదిరాజ్ సంఘ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం నూతన కమిటీని సత్కరించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భాషమొని యాదగిరి ,గుణమోని యాదగిరి ,నూకం హరిప్రసాద్ ,నుకం రామస్వామి,సామ వెంకటేష్ ,భాషమోని ఈశ్వరయ్య,ఎడ్ల రజినీకాంత్ ,సామ పవన్,సామ మల్లేష్ , నూకం కృష్ణ, ముదిరాజ్ సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్ ఆశ్రమ వాసులకు రోటరీ ఆర్థిక సాయం



యాదాద్రి భువనగిరి జిల్లా 22 అక్టోబర్ ప్రజాపాలన: రోటరీ క్లబ్ మాజీ డైరెక్టర్ శ్రీ ఐలవరపు ప్రసాద్ కూతుళ్లు చిరంజీవులు ఐలవరపు అశ్విత మరియు అన్విత సౌజన్యంతో జనగామ జిల్లా వర్ధన్ ఆశ్రమం బాలికలకు దీపావళి పండుగ సందర్భంగా రూ.20000 ల విలువ దుస్తులు మరియు చెప్పుల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి మెంబర్షిప్ ఎక్స్ టెన్షన్ తెలంగాణ రీజియన్ చైర్మన్ డా.ఎంపల్ల బుచ్చిరెడ్డి , అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి,కార్యదర్శి పక్కీర్ కొండల్ రెడ్డి, ఎండి హనీఫ్ మెమన్ కోశాధికారి, ఆశ్రమ నిర్వాహకులు కత్తుల లక్ష్మి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో ఉప ఎన్నికల్లో ప్రచారంలో కొత్త కురుమ మంగమ్మ శివకుమార్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 23ప్రజాపాలన ప్రతినిధి : మునుగోడు ఉపఎన్నికల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 10,11,12, వార్డులల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి పాల్వాయి స్రవంతి కి మద్దతుగా టి. పి. సి. సి. కార్యదర్శి, చౌటుప్పల్ క్లస్టర్ ఇంచార్జ్ శ్రీ.. కొత్తకుర్మ శివకుమార్ తో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించిన జిల్లా కౌన్సిలర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి.. కొత్తకుర్మ మంగమ్మ ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ చైర్మన్ కామేష్, జంగయ్య, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్, సైదులు, శివ, వివిధ వార్డు అధ్యక్షులు సత్యం, రమేష్, శ్రీనివాస్, నాగరాజు, రామ్ బాబు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు మోముల్లో కాంతులు నింపడమే తెలంగాణ ప్రభుత్వం యొక్క ధ్యేయం: జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు మండలం (ప్రజా పాలన): బూర్గంపాడు మండల ప్రజలందరూ దీపాల అలంకరణలతో ,సుఖ సంతోషాలతో ,టపాసులు కాల్చుకొని, దీపాల అలంకరణతో అమ్మవారిని పూజించి దీపావళి ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని వారందరికీ కూడా దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరికీ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల యొక్క మోముల్లో సుఖసంతోషాలు చూడాలని ఉద్దేశంతో దళితులకు దళిత బంధు ,రైతుబంధు ,ముసలివారికి ఆసరాగా ఆసరా పెన్షన్లు, తెలంగాణ ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్, తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని వారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలందరూ కూడా ఎంతో సుఖసంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క దేయమని వారు తెలియజేశారు.

## ఉపసర్పంచ్ కూతురు జన్మదిన వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ మండల యూత్ ప్రసిడెంట్ గోనెల నాని



బూర్గంపాడు ( ప్రజా పాలన. ):భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ సాయి ప్రత్యూష,కిషోర్ దంపతుల గారాల కూతురు “ఖుషిఖ” జన్మదిన వేడుకలను తమ నివాసంలో ఘనంగా నిర్వహించారు.ఈ క్రమంలో ఈ జన్మదిన వేడుకలకు వారి యొక్క ఆహ్వానం మేరకు విచ్చేసిన తెరాసా మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని చిన్నారి ఖుషిఖకి జన్మదిన వేడుకలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గోనెల నానితో పాటు వారి మిత్ర బృందం తోకల సతీష్,కోట రమేష్,బర్ల ముత్యం,మందా ప్రసాద్,బబ్బు రాయుడు మరియు గ్రామ వైద్యుడు కేసుపాక మహేష్ నియోజకవర్గ విద్యార్థి విభాగం నాయకుడు బర్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు



బూర్గంపాడు ( ప్రజా పాలన.) భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరం పల్లి బంజర గ్రామానికి చెందిన కామిరెడ్డి పెద్ద లక్ష్మమ్మ ( 9 0 ) సంవత్సరాలు అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి మృతురాలి పార్థివ దేహానికి నివాళులర్పించి అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం జడ్పిటిసి కామారెడ్డి శ్రీలత మరియు మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మేడగం లక్ష్మీనారాయణ రెడ్డి, కగేందర్ రెడ్డి, రామ కొండారెడ్డి ,పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# ముస్తఫా ముస్తఫా.. 'మళ్లీ వస్తా' ముస్తఫా..!




సినిమా ఇండస్ట్రీలో ప్రస్తుతం ఓ కొత్త ట్రెండ్ నడుస్తోంది. తమ అభిమాన హీరోల పుట్టిన రోజులు ఇతరత్రా ముఖ్యమైన పర్వదినాలను పురస్కరించుకొని దర్శక నిర్మాతలు తమ సినిమాలను రీ రిలీజు చేస్తున్నారు. 1980-90 1990-20లో సూపర్ హిట్స్ బ్లాక్ బస్టర్లు నిలిచిన సినిమాలన్నీ మాస్టర్ ప్రింట్ లో విడుదలవుతూ నేటి యూత్ ను ఆకట్టుకుంటున్నాయి. తెలుగులో పవన్ కల్యాణ్ 'జల్సా'.. మెగాస్టార్ చిరంజీవి 'ఇంద్ర'.. నందమూరి బాలకృష్ణ 'చెన్నకేశవరెడ్డి' మూవీలు రీ రిలీజై అభిమానులను అలరించడంతో భారీ వసూళ్లను రాబట్టాయి. ఇక నేడు 'డార్లింగ్' ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా 'బిల్లా' మూవీ సైతం మాస్టర్ ప్రింట్ తో విడుదలైంది. ఇక ఈ ట్రెండ్ గత 25ఏళ్ల క్రితం రిలీజైన సూపర్ హిట్ ప్రేమకావ్యం 'ప్రేమదేశం'ను తాకింది. 1996లో విడుదలైన 'ప్రేమదేశం' నాటి యూత్ ను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సినిమా ఏఆర్ రెహమన్ సంగీతం సమకూర్చాడు. ఇందులోని ప్రతీపాట మ్యూజికల్ హిట్టుగా నిలిచింది. 'ముస్తఫా ముస్తఫా.. డోంట్ వర్రీ ముస్తఫా..' అంటూ స్నేహం గొప్పతనం గురించి సాగే పాట కొన్నేళ్లపాటు ప్రతీ కాలేజ్ ఫంక్షన్లో వినబడింది. 'కాలేజీ స్టయిలే'.. 'హాలో డాక్టర్'..'నన్ను నేనే మరిచనే'.. 'వెన్నలా.. వెన్నలా..' వంటి సాంగ్స్ యూత్ ను కట్టిపాడేశాయి. ఇద్దరు స్నేహితులు ఒకే అమ్మాయిని గాఢంగా ప్రేమించే కథాంశంతో 'ప్రేమదేశం' తెరకెక్కింది. టబూ అబ్బాస్ వినీత్ లు కాలేజ్ స్టూడెంట్స్ గా ప్రేమికులుగా అద్భుతంగా నటించారు. దీంతో ఈ సినిమా అప్పట్లో పెద్ద సెన్సేనల్ హిట్ అయింది. ఈ మూవీ తర్వాత టబూ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. అబ్బాస్ వినీత్ లు యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకున్నారు. 90 దశాబ్దంలో వచ్చిన ఈ అద్భుత ప్రేమకావ్యాన్ని శ్రీ మాతా క్రియేషన్స్ రీ రిలీజు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే విడుదల తేదిని ప్రకటించే అవకాశం ఉంది. దాదాపు 25ఏళ్ల తర్వాత వస్తున్న 'ప్రేమదేశం' మూవీని నేటి యూత్ ఎలా ఆదరిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## అక్కడ 'కాంతార' ముందు తేలిపోయిన కొత్త సినిమాలు



మొన్న శుక్రవారం తెలుగు ప్రేక్షకుల ముందుకు ఓరి దేవుడా.. ప్రిన్స్.. జిన్నా.. సర్దార్ సినిమాలు వచ్చిన విషయం తెల్సిందే. ఈ సినిమా ల్లో ఏ ఒక్కటి కూడా సూపర్ డూపర్ సక్సెస్ అన్నట్లుగా సక్సెస్ టాక్ ను దక్కించుకోలేక పోయాయి. ఈ అన్ని సినిమాలు కూడా యూఎస్ లో రిలీజ్ అయ్యాయి. వీటిల్లో ఏ ఒక్కటి కూడా యూఎస్ బాక్సాఫీస్ వద్ద ఆహా అన్నట్లుగా వసూళ్ల ను నమోదు చేయలేక పోయింది. ఓరి దేవుడా సినిమా మొదటి రోజు దాదాపుగా 65 వేల డాలర్లను మాత్రమే రాబట్టింది. ఇక సర్దార్ సినిమా కూడా పెద్దగా యూఎస్ లో వసూళ్లను నమోదు చేయడం లో విఫలం అయ్యింది. 218 లొకేషన్స్ లో సర్దార్ విడుదల అయినా కూడా 70 వేల డాలర్ల వరకు రాబట్టినట్లుగా తెలుస్తోంది. ఇక జిన్నా సినిమా విషయానికి వస్తే కేవలం 800 డాలర్లను మాత్రమే సినిమా రాబట్టినట్లుగా సమాచారం అందుతోంది. అక్కడ జిన్నా సినిమా ను జనాలు పట్టించుకోవడం లేదు. ఇక ప్రిన్స్ సినిమా యొక్క పరిస్థితి కూడా గొప్పగా ఏమీ లేదు. తమిళ వెర్షన్ మరియు తెలుగు వెర్షన్ కలిపి కూడా లక్ష డాలర్లను కూడా రాబట్టలేకపోయింది. అయితే మొన్న విడుదల అయిన సినిమాల్లో ప్రిన్స్ అక్కడ కాస్త ఎక్కువగా రాబట్టింది అనవచ్చు. శివ కార్తికేయన్ కి ఉన్న ఫాలోయింగ్ కారణంగా సినిమా కు ఆ మాత్రం కలెక్షన్స్ నమోదు అయ్యాయి. ఈ వారం విడుదల అయిన సినిమాలతో పోల్చితే గత వారం విడుదల అయిన సినిమా కాంతార కు ఎక్కువ వసూళ్లు నమోదు అవుతున్నాయి. బాక్సాఫీస్ వద్ద కాంతార జోరు కంటిన్యూ అవుతుంది. యూఎస్ లో ఇప్పటి కాంతార సినిమా మిలియన్ డాలర్ల మార్క్ ను టచ్ చేసినట్లుగా సమాచారం అందుతోంది. మరో మిలియన్ డాలర్ల వరకు కాంతార రాబట్టినా ఆశ్చర్యం లేదు.

# ప్రేమ పెళ్లిపై నోరువిప్పిన అను..



ఆకట్టుకునే అందం అంతకుమించిన టాలెంట్ ఉన్నా.. సక్సెస్ లేని ముద్దుగుమ్మల్లో అను ఇమ్మాన్యుయేల్ ఒకరు. మజ్ను మూవీ తో టాలీవుడ్ లోకి అడుగు పెట్టిన ఈ అందాల భామ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అక్కినేని నాగచైతన్య వంటి అగ్ర హీరోలతో సినిమాలు చేసింది. కానీ ఆమెకు బ్రేక్ మాత్రం రాలేదు. అను తొలి సినిమా మజ్ను మినహా మిగిలిన చిత్రాలేవీ ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోయాయి. చాలా కాలం నుంచి సరైన హిట్ కోసం ఎదురు చూస్తున్న అను ఇమ్మాన్యుయేల్ త్వరలోనే ఊర్వశివో రాక్షసివో అనే సినిమాతో ప్రేక్షకులను పలకరించబోతోంది. రాకేశ్ శశి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రంలో అల్లు శిరీష్ హీరోగా నటించారు. మొదట ఈ చిత్రానికి ప్రేమ కాదంట అనే టైటిల్ ను పెట్టారు. ఆ తర్వాత ఏమైందో ఏమో గానీ.. ఊర్వశివో రాక్షసివోగా టైటిల్ ను మార్చి సినిమాను ప్రమోట్ చేస్తున్నారు. అల్లు అరవింద్ సమర్పణలో శ్రీ తిరుమల ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్పై ధీరజ్ మొగిలినేని నిర్మించిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ నవంబర్ 4న గ్రాండ్ రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలోనే చిత్ర టీమ్ జోరుగా ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తూ సినిమాపై మంచి హైప్ను క్రియేట్ చేస్తున్నారు. అయితే ప్రమోషన్స్ లో భాగంగా అను ఇమ్మాన్యుయేల్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొంది. ఈ సందర్భంగా ఆమె ఎన్నో ఆసక్తికర విషయాలను పంచుకుంది. అలాగే ప్రేమ పెళ్లిపై సైతం అను నోరు విప్పింది. గత కొద్ది రోజుల నుంచి అల్లు శిరీష్తో అను ఇమ్మాన్యుయేల్ ప్రేమలో ఉందని వీరిద్దరూ డేటింగ్ చేస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ వార్తలు నిజం కాదని.. తామిద్దరం మంచి ఫ్రెండ్స్ అని ఇప్పటికే అల్లు శిరీష్ స్పష్టం చేశాడు. ఓ కొత్త సినిమా వస్తున్నప్పుడు ఇలాంటి వార్తలు రావడం సహజమేనని శిరీష్ పేర్కొన్నారు. అయితే తాజా ఇంటర్వ్యూలో అను ఈ వార్తలపై పరోక్షంగా స్పందించింది. తాను ఎవరితోనూ ప్రేమలో లేనని డేటింగ్ కూడా చేయడం లేదని అను చెప్పుకొచ్చింది. అలాగే ఇప్పట్లో పెళ్లి చేసుకునే ఆలోచన లేదని.. ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం కెరీర్ పైనే ఉందని ఆమె వెల్లడించింది. మొత్తానికి అల్లు శిరీష్ తో ప్రేమ దోమ అన్న వార్తలకు అను పులిస్టాప్ పెట్టకనే పెట్టేసింది. మరి సక్సెస్ కోసం అరాటపడుతున్న ఈ భామ.. ఊర్వశివో రాక్షసివో సినిమాతో అయినా హిట్ కొడుతుందా..? లేదా..? అన్నది చూడాలి.

# పూరీ డ్రీమ్ ప్రాజెక్ట్ చేతులు మారుతోందా..?



డేరింగ్ అండ్ డేషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఇటీవల 'లైగర్' సినిమాతో డబుల్ డిజాస్టర్ అందుకున్నాడు. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా భారీ ఎత్తున తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా సినిమాని ఆడియన్స్ రిజెక్ట్ చేసారు. దీంతో పూరీ పాన్ ఇండియా ఆశలపై నీళ్లు చల్లడమే కాదు.. ఆయన చుట్టూ అనేక పుకార్లు వ్యాపించాయి. 'లైగర్' సినిమా రిలీజ్ అవ్వకముందే విజయ్ దేవరకొండ హీరోగా పూరీ జగన్నాథ్ 'జనగణమన' (%జీ+వీ%) అనే చిత్రాన్ని సెట్స్ మీదకు తీసుకొచ్చాడు. భారీ బడ్జెట్ తో పాన్ ఇండియా స్థాయిలో రూపొందించడానికి ప్లాన్ చేసుకున్నారు. ఇది పూరీ డ్రీమ్ ప్రాజెక్ట్ గా పేర్కొనబడింది. సూపర్ స్టార్ మహేష్ బాబు దగ్గర నుంచి అనేక మంది స్టార్ హీరోల చేతులు మారి.. చివరకు వీడీ చెంతకు చేరింది. పూరి కనెక్ట్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్లపై %జీ+వీ% చిత్రాన్ని అఫీషియల్ గా లాంచ్ చేశారు. దీనికి ఛార్మి కౌర్ - దర్శకుడు వంశీ పైడిపల్లి నిర్మాతలు. ముంబైలో కొన్ని రోజులు షూటింగ్ కూడా చేసారు. అయితే 'లైగర్' ఫ్లాప్ తో ఈ ప్రాజెక్ట్ పై నీలినీడలు కమ్ముకున్నాయని కథనాలు వచ్చాయి. 'జనగణమన' చిత్రాన్ని పూర్తిగా పక్కన పెట్టేశారని రూమర్స్ వచ్చాయి. జేజీఎమ్ ఆగిపోయిన నేపథ్యంలో పూరీ జగన్నాథ్ కు హీరో దొరకడం లేదని.. 'లైగర' ఫెయిల్యూర్ తో ఆర్థికంగా కూడా దివాళ తీశాడని పుకార్లు పుట్టుకొచ్చాయి. అయితే ఇప్పుడు వినిపిస్తున్న టాక్ ప్రకారం 'జనగణమన' సినిమా ఆగిపోలేదని తెలుస్తోంది. కాకపోతే విజయ్ దేవరకొండతో కాకుండా మరో హీరోతో చేయడానికి పూరీ ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. పాన్ ఇండియా స్థాయిలో సత్తా చాటాలని ప్లాన్ చేసుకున్న పూరీ.. బాలీవుడ్ హీరోలతో టచ్ లో ఉంటున్నాడట. రణవీర్ సింగ్ - విక్కీ కౌశల్ వంటి హీరోలతో సినిమా చేసే ఆలోచనలో వున్నాడట. అంతేకాదు తన డ్రీం ప్రాజెక్ట్ ని ఇద్దరు హీరోలో ఎవరో ఒకరితో చేసే అవకాశం ఉందని.. దీని కోసం మళ్ళీ ముంబైలోనే మకాం వేయనున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. 'లైగర్' సినిమా కోసం గత మూడేళ్ళుగా ముంబైలోనే ఉన్న పూరీ జగన్నాథ్.. ఇటీవల తన విలాసవంతమైన ఆఫీస్ స్థలాన్ని ఖాళీ చేసి హైదరాబాద్ కు వచ్చినట్లు టాక్ వచ్చింది. అయితే ఇందులో ఏమాత్రం నిజం లేదని.. ఆఫీస్ అక్కడే వుందని తాజాగా వినిపిస్తోంది. 'జనగణమన' పనుల అక్కడి నుంచే జరుగుతాయని అంటున్నారు. ఇక ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ కు బడ్జెట్ పెట్టడానికి బాలీవుడ్ బడా బ్యానర్స్ ముందుకు వస్తున్నాయని నివేదికలు పేర్కొన్నాయి. ఏదేమైనా ఒకప్పుడు క్రేజీ డైరెక్టర్ చలామణి అయిన పూరీ జగన్నాథ్.. 'లైగర్' ఫ్లాప్ తో ఎన్నడూ లేనంత నెగిటివిటీని కూటగట్టుకున్నారు. అందుకే తన తదుపరి సినిమాతో సాలిడ్ హిట్టు కొట్టి బౌన్స్ బ్యాక్ అవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. పూరీ సైతం ఈసారి పాన్ ఇండియా స్థాయిలో హిట్టు కొట్టడానికి ప్లానింగ్స్ వేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

# రామ్ తో జాతిరత్నం.. ఉస్తాద్. ఇస్మార్ట్ కాంబో..!



జాతిరత్నం సినిమాతో సెన్సేషనల్ హిట్ అందుకున్న అనుదీప్ కెవి ఆ మూవీ తర్వాత తమిళ హీరో శివ కార్తికేయన్ తో ప్రిన్స్ సినిమా చేశాడు. తెలుగు తమిళ భాషల్లో బైలింగ్వల్ మూవీగా ప్రిన్స్ వచ్చింది. దీపావళి కానుకగా రిలీజైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో లేదని టాక్. కథలో ఎలాంటి కొత్తదనం లేకపోవడం జాతిరత్నం తరహాలోనే మొత్తం డైలాగ్స్ తో నడిపించడమే ప్రిన్స్ సినిమాను రొటీన్ అనిపించేలా చేశాయని చెప్పొచ్చు. జాతిరత్నం సినిమానే మళ్లీ చూసినట్టుంది అంటూ పబ్లిక్ చెబుతున్నారు. ప్రిన్స్ తో అనుదీప్ కెవి అంచనాలను అనుకోలేదు. ఈ మూవీ తర్వాత రెండు భారీ ప్రొడక్షన్స్ నుంచి అనుదీప్ ఛాన్స్ అందుకున్నట్టు తెలుస్తుంది. అందులో ఒకటి హారిక హాసిని క్రియేషన్స్ కాగా.. మరొకటి మైత్రి మూవీ మేకర్స్. హారిక హాసిని బ్యానర్ లో విక్టరీ వెంకటేష్ తో సినిమా ప్లానింగ్ లో ఉంది. మైత్రి మూవీ మేకర్స్ తో రామ్ హీరోగా అనుదీప్ సినిమా ఉంటుందని తెలుస్తుంది. మొదటి సినిమా పిట్టగోడ పెద్దగా ఎవరికి తెలియకపోయినా జాతిరత్నంతో ప్రేక్షకులను మెప్పించిన అనుదీప్ ప్రిన్స్ హిట్టు కొడితే లెక్క వేరేలా ఉండేది. కానీ ప్రిన్స్ సినిమాకు మిశ్రమ స్పందన వచ్చింది. అందుకే ఈ టైం లో రామ్ అనుదీప్ తో సినిమా చేయడం ఎంతవరకు కరెక్ట్ అని అంటున్నారు ఆడియన్స్. ది వారియర్ సినిమాతో మరో ఫ్లాప్ తన ఖాతాలో వేసుకున్న రామ్ ప్రస్తుతం బోయపాటి శ్రీను డైరక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా తర్వాత అనుదీప్ డైరక్షన్ లో రామ్ సినిమా ఉంటుందని తెలుస్తుంది.

# వరల్డ్ ప్రీమియర్ సిద్ధమైన "ది వారియర్"..!



ఈ ఏడాది టాలీవుడ్ దగ్గర మంచి అంచనాలు మంచి అంచనాలు నెలకొల్పుకొని రిలీజ్ కి వచ్చిన చిత్రాల్లో ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని హీరోగా యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ కృతి శెట్టి హీరోయిన్ గా నటించిన యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం "ది వారియర్" కూడా ఒకటి. అయితే ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు ఎన్ లింగుసామి తెరకెక్కించగా దీనికి మంచి ఓపెనింగ్స్ కూడా దక్కాయి. కానీ చిత్రం అయితే అనుకున్నంత సక్సెస్ ని అందుకోలేదు. ఇక ఇదిలా ఉండగా ఈ వరల్డ్ ప్రీమియర్ గా టెలికాస్ట్ అయ్యేందుకు సిద్ధం అయ్యింది. మరి ఈ చిత్రం శాటిలైట్ హక్కులని ప్రముఖ సంస్థ స్టార్ మా వారు కొనుగోలు చేయగా అందులో ఈ చిత్రం త్వరలో టెలికాస్ట్ కాబోతున్నట్టుగా కన్ఫామ్ అయ్యింది. మరి టెలికాస్ట్ డేట్ ఎప్పుడు అనేది రావాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించాడు.




జై భీమ్
పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.
గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్‌ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.
ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.
మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989